Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం, ఏప్రిల్ 16, 2025 | సంపుటి - 20 | సంచిక 194 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ట్రంప్ దూకుడుకు చైనా కళ్లెం



**కీలక ఖనిజాల ఎగుమతులు నిలిపివేత**

**టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాలకు ముడిసుకు దెబ్బ**


వాషింగ్టన్ : అమెరికా – చైనాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగు తోంది. ఈ క్రమంలో చైనా కూడా ట్రంప్ తీరుకు ఘాటుగా సమాధానం ఇస్తోంది. ఈక్రమంలో అమెరికాకు అవసరమైన పలు వస్తువులపై నిషేధం విధించి, ఎగుమతు లను నిలిపివేసింది. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచినట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

**ఓవర్‌లోడ్‌తో కిందకు దిగిపోయిన లిఫ్ట్**

**లిఫ్ట్‌లో సిఎం తదితరులతో ఓవర్‌లోడ్**

**ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న సిబ్బంది**




## భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ

**అప్పులు, భూముల అమ్మకంతో నడుస్తున్న ప్రభుత్వం**

**పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను**

**తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి ఏర్పాటు**

**మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు.

మిగతా 2లో



తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ-పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు.

## ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

**ప్రత్యామ్నాయ ఇంధన వనరులు వాడాలి**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మళ్లాలని ఆయన సూచించారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ...ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టేందుకు

## పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

**మంత్రివర్గ విస్తరణ అధిష్టానం పరిధిలో ఉంది**

**సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే**

**సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి**

**విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**

**పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ సూచన**

హైదరాబాద్ :

ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభాపక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా

2లో



రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷-టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు.



## ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

**ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి**

**ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు**

**సిటిజన్‌గ్లోబల్ కేపబిలిటీసెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు**

**గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు.**

హైదరాబాద్ : ఢిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుంకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ

2లో

## కెసిఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు

**ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు**

**ప్రభుత్వం చేసే మంచి పనులు జీర్ణించుకోలేని గులాబీనేతలు**

**ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై పొంగులేటి ఆగ్రహం**



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. 'భూభారతి' వచ్చాక కొత్త

2లో

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు కేబినేట్ ఆమోదం



**రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం**

**రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణం**

**నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగింత**

**విశాఖలో ఐటి విస్తరణకు పెద్దపీట**

**టిసిఎస్‌కు 21.66 ఎకరాల కేటాయింపు**

**30 మెగావాట్ల సామర్థంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం**

**ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు**

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

మిగతా 2లో

# ట్రంప్ దూకుడుకు చైనా కళ్లెం

అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యూఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది. ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళనకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హసెట్ పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ఈ ఖనిజాల అవసరం ఎక్కువగా ఉందన్నారు. డ్రాగన్ నిర్ణయం వల్ల పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్లు కంపెనీలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని.. వీటిపై డ్రాగన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల 100 శాతం మాంద్యం వస్తుందని తామేమీ అనుకోవట్లేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెలుతున్నాయి. తాజాగా బీజింగ్ చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపైనా ఉండనుంది. తొలుత చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను ట్రంప్ 54శాతం పెంచడంతో కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. మరోసారి అగ్రరాజ్యం సుంకాలను 145 శాతానికి పెంచడంతో అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతోపాటు- ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్‌మార్టిన్, -టె-స్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు. దీంతో అమెరికా ప్రభుత్వం చైనా చర్యలపై ఆందోళన వ్యక్తంచేస్తోంది.

# నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్ ఓవర్‌లోడ్ కారణంగా సాంకేతకి సమస్య ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. సీఎం ఎక్కిన లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ- సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భం హోటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హోటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హోటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హోటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది.

# కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

## దళారులను నమ్మి మోసపోవద్దు

నిజామాబాద్ : రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలని మార్కెటింగ్ అధికారులు సూచించారు. తూకాల్లో మోసం జరుగకుండా డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశాం. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయించాలన్నారు. ప్రభుత్వం వరి పంటకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుంటోంది. ధాన్యం డబ్బును బ్యాంకు ఖాతాలో వేయడంతో పాటు తూకాల్లో ఎలాంటి మోసాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిని అన్నదాతలు అర్థం చేసుకుని ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి. ప్రతీ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను తరలించేందుకు అయ్యే ఖర్చును తగ్గిచ్చేందుకు కృషి చేస్తోంది. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. డిజిటల్ తూకం మిషన్, మద్దతు ధరతో పాటు సకాలంలో రైతులకు డబ్బులు అందిస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ధాన్యం కొనుగోలు అమ్మకునేందుకు దళారులను ఆశ్రయించడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీనిని గమనించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు వరి ధాన్యాన్ని పెద్ద ఎత్తున ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు చేరుస్తున్నారు. రైతుల వద్ద నుంచి పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ నంబర్లను సేకరించి తేమ 17 శాతం వరకు ఉంటేనే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు. రైతుల అకౌంట్లలో నాలుగైదు రోజుల్లో నగదు చేరేలా చర్యలు చేపడుతున్నారు.

# రైతులకు గుదిబండగా అప్పులు

జగిత్యాల : వ్యవసాయం కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ప్రధానంగా పంటపెట్టుబడుల కోసం నేటికీ వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుని అవస్థలు పడుతున్నారు. తీసుకున్న అప్పులకు వడ్డీలు తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. దీంతో సమస్య తాత్కాలిక ఉపశమనం కలిగిస్తోంది తప్ప సమస్యను శాశ్వతంగా దూరం చేయడం లేదు. ఇదే సమయంలో అప్పుల ఊబినుంచి బయటపడడానికి ఆత్మహత్యలను వీరు ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆయా రైతుల కుటుంబాలు మరింతగా ఊబిలో చిక్కుకుని పోతున్నాయి. తెలంగాణలో పరిస్థితిని మార్చేలా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నారు. రైతులకు పెట్టుబడతో పాటు రాయితీ విత్తనాలు,ఎరువులు అందుతున్నాయి. అలాగే బీమా సౌకర్యం రాబోతున్నది. ఇకపోతే 24 గంటల ఉచిత కరెంట్ అందుతోంది. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అంతేగాకుండా బలవంతంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఇవన్నీ జాతీయస్థాయిలో జరగాలి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలుకూడా తెలంగాణ తరహాలో చొరవ తీసుకోవాలి. అప్పుడే మార్పు కనిపిస్తుంది. రైతులకు భరోఎసా దక్కి వ్యవసాయం ముందుకు సాగుతుంది. తెలంగాణలో రైతుబంధు సాయం అందడంతో ఇప్పుడు వీరిలో కొంత భరోసా పెరగింది. రైతు ఏ కారణంతో చనిపోయినా ఆ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా బీమా పరిహారంలో రూ.5 లక్షలు అందజేస్తారు.

# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల అమ్మకంలో బిఆర్‌ఎస్‌తో పోటీ

ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యా నించారు. యూనివర్సిటీ- అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదరాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమీ నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ- వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు- అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-ందని అన్నారు. ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ- లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బోరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు. భవిష్యత్ లో హైదరాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.

# ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

ప్రజలు కూడా బాధ్యతగా ముందుకు రావాలన్నారు. పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమన్నారు. మనం దాదాపు రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటు-న్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. దిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు చేయడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో దిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని తెలిపారు. దిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్లకు తగ్గుతుందని.. వైద్య పరిశోధనను ఉటంకిస్తూ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ- రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో దిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు- గతేడాది విడుదలైన లాన్సెట్ ఎ÷-లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది. దీని ఆధారంగా గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఆధారపడాల్సి ఉందన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు కేబినేట్ ఆమోదం

నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖలోని ఐటీ-హిల్ -3 పైన టీసీఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపునకు అంగీకరించింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ఎ÷-లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. సచివాలయంలో జరిగిన భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రిమండలి చర్చించి ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ , సీఆర్డీఏ, అసెంబ్లీ, హైకోర్టు నూతన భవనాలు వంటి 24 ప్రధాన అంశాలే అజెండాగా క్యాబినెట్ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ 46వ అథారిటీ- నిర్ణయాలకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది. అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి5వ సమావేశంలో నిర్ణయించారు. వీటి ద్వారా 32,133 మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్ధిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం. గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని నిమ్మల రామానాయుడు తెలిపారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ పని చేసింది.. ఇప్పుడు ఎన్డీయే కూడా కట్టు-బడి ఉందన్న ఆయన.. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ జరిగింది.. ఆర్డినెన్స్ రెండురోజుల్లో వస్తుంది.. ఆ తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందన్నారు.. ఇక, ఎన్డీఏ కూటమి వేట నిషేధ సమయంలో మత్స్య కారుల సాయాన్ని పది వేల నుంచి 20 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందంటూ మత్స్యకారులకు శుభవార్త చెప్పారు మంత్రి నిమ్మల.. ఈ నెల 26వ తేదీన మత్స్యకారులకు రూ.20 వేల చొప్పు సాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తారని తెలిపారు.. ఐటీ- సెక్టార్ కి భూములు ఇచ్చే విషయంలో విధానాలు సరళంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం.. రాజధాని పనులు త్వరితగతిన ప్రారంభించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.. రాష్ట్రంలో వైసీపీ కులాలు.. మతాలు.. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.. మాజీ సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో మతాల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమం జరుగుతోంది. వక్ఫ్ బిల్ పేరుతో ముస్లిం.. పాస్టర్ పేరుతో -క్రైస్తవులు.. గో మరణాల పేరుతో హిందువులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాజ్యసభ లో వక్ఫ్ సవరణ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేసి.. బయటకు వచ్చి డబుల్ స్టాండ్ రాజకీయం చేశారని దుయ్యబట్టారు. డిక్లరేషన్ ఇవ్వడానికి నిరాకరించిన వ్యక్తి టీటీడీపై మాట్లాడతారు... భూమన చరిత్ర ఎవరికి తెలియదు.. ఆయన నాస్తికుడు.. ఐదేళ్ల వైసీపీ పాలనలో గోవులు చనిపోవడంపై నిన్న టీటీడీ ఈవో వివరించారిన తెలిపారు మంత్రి నిమ్మల. ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు.

# ట్రిలియన్ డాలర్ల ఎకానమి దిశగా తెలంగాణ

వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు-ంది. పెట్టు-బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫారమ్‌లైన న్యూరో, ఎ÷-లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ-, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది. అమెరికా చెందిన సిటిజన్స్ సంస్థ, కాగ్నిజెంట్ చేతులు కలపటంపై తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి అన్నారు. పైగా అనేక జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ డెస్టినేషన్ గా మారింది. ప్రస్తుతం హైదరాబాదులో అత్యుత్తమ టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటమే ప్రపంచ దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవటానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

# కెసిఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు

ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారని పొంగులేటి వ్యాఖ్యానించారు. భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామన్నారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతామని చెప్పారు. కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి ఛార్జ్‌షీట్

## ఛార్జ్‌షీటులో సోనియా, రాహుల్ పేర్లు

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

న్యూఢిల్లీ : 'నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. ఇప్పటికే ఈ కేసుతో ముడిపడి ఉన్న ఆస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 25న దిల్లీ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టనుంది.మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే తొలిసారి. హరియాణాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటు-చేసుకోవడం గమనార్హం. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీ-వల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నోటీసులు జారీ చేసింది. తాజాగా దిల్లీ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. తదుపరి విచారణను కొనసాగిస్తున్నట్లు- తెలిపింది. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడమనేది చట్టబద్ధమైన పాలన ముసుగులో ప్రభుత్వ ప్రాయోజిత నేరంగా కాంగ్రెస్ పేర్కొంది. తమ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నేతలపై ఛార్జిషీట్ దాఖలు చేయడం.. ప్రధాని, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలు, బెదిరింపులకు పాల్పడటం తప్ప మరొకటి కాదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మండిపడ్డారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ, నాయకత్వం మౌనంగా ఉండబోవన్న ఆయన.. 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

## ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం

## రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు

## వేధించే నాయకులు, అధికారులను వదలబోం

## సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



కామారెడ్డి,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ): ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు– తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు– అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు–కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు– అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

# కులమతాలతో చిచ్చు పెట్టే యత్నాలు

## వైకాపా కుయుక్తులను ఇప్పటికే గుర్తించాం

## అందరూ అప్రమత్తంగా ఉండి ఎండగట్టాలి

## మంత్రులకు వివరించిన సిఎం చంద్రబాబు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల, తిరుమల గోశాల, వక్ఫ్ బిల్లు వంటి అంశాలపై వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలంతా ఒకదాని వెంట మరొకటిగా సమస్యలను తీసుకువచ్చి ఏపీ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏపీ క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కూటమి నేతలంతా అప్రమత్తంగా ఉండాలని, పాస్టర్ ప్రవీణ్ విషయంలో అన్ని సాక్ష్యాలు చూపించినా ఇంకా బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమాజంలో అశాంతి రేపి అల్లర్లు సృష్టించాలని వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. మనం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు క్లియర్‌గా చెప్పి చేద్దాం. వక్ఫ్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ అంశాల్లో మనం క్లియర్‌గా ఉన్నాం. వక్ఫ్ బిల్లుపై వైసీపీ మూడు రకాలుగా వ్యవహరించింది. ఆ పార్టీ ఎంపీలు లోక్ సభలో వ్యతిరేకిస్తూ రాజ్యసభలో అనుకూలంగా ఓటేశారు. మరోవైపు బయటకు వచ్చి మళ్లీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పాస్టర్ ప్రవీణ్ విషయంలోనూ విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారు. వైసీపీ వైఖరి ఎలా ఉందనేది అందరికీ అర్థం అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, కూటమి నేతలు ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. రాజధాని అమరావతిలో అన్ని పనులకు టెండర్లు పిలిచాం. రహదారులు, రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదుపాయాలు కల్పనకూ టెండర్లు పిలిచాం. భవనాల అన్నింటికీ టెండర్లు ఖరారు చేశాం. వీటన్నింటినీ మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం. అందుకు అనుగుణంగానే ప్రణాళికలు రూపొందించాం. 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఉంటుంది. అమరావతి పనులను మోదీ రీస్టార్ట్ చేస్తారు. మూడేళ్లలో అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం, అమరావతి పనులు మొత్తం పూర్తి అవ్వాల్సిందే. అసెంబ్లీలో అంతర్గత వసతి మొత్తం ఎలా ఉండాలనే అన్న అంశంపై మంత్రులు చర్చించాలి. ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల పర్యటను వెళ్లినప్పుడు మూడు పార్టీలు నేతలను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలి. సూర్యఘర్‌ను పథకాన్ని ఇంకా వేగంగా అమలు చేయాలి. ప్రభుత్వ భవనాలపైనా సూర్యఘర్ ఫలకాలు అమర్చాలి. రాజకీయంగా మేమంతా ఎక్కడా తప్పు చేయడం లేదు. కానీ అధికారుల అవినీతిపై ఎక్కువగా చర్చ జరుగుతోంది. దీన్ని వారు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో తగిన చర్యలు ఉంటాయి. జిల్లాస్థాయిల్లో రెవెన్యూ అంశాల సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటిలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని తెలిసింది. అందరూ జాగ్రత్తగా పని చేయాలని చంద్రబాబు సూచంచారు.

# మే15 నుంచి26 వరకు సరస్వతీ పుష్కరాలు

## కాళేశ్వరంలో పుష్కర ఏర్పాట్లు... మొబైల్ యాప్ ప్రారంభం

హైదరాబాద్ : తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు జరగనున్నాయి. పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్, మొబైల్ యాప్, పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పుష్కరాల వేళ భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలకు నిత్యం 50 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. కాళేశ్వరంలో 17 అడుగుల ఏకశిల రాతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు– తెలిపారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో టెంట్ సిటీ– నిర్మించనున్నట్లు చెప్పారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 35 కోట్లు– కేటాయించిందని మంత్రులు పేర్కొన్నారు. తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని కూలుస్తామని ఎక్కడా అలేదు

## ప్రభుత్వపై వ్యతిరేకత వస్తోందని చెప్పాం

## తామంతా కెసిఆర్ ఆత్మలేమనన్న కొత్త ప్రభాకర్ రెడ్డి

సిద్దిపేట : రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ తాను ఎక్కడా చెప్పలేదని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా వర్గాల వారు తమ దృష్టికి తెచ్చిన అంశాలను తమ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుకున్నామని ఆయన వివరించారు. మంగళవారం సిద్దిపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిన్నరగా అన్ని రంగాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. దాని ఫలితమే ప్రభుత్వంపై ఈ అసంతృప్తి అని ఆయన అభివర్ణించారు. అయితే తాను బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆత్మనే.. తానే కాదు పార్టీలోని శ్రేణులంతా కేసీఆర్ ఆత్మేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు ఉండాలని తమ పార్టీ అధినేత కేసిఅరే ఆకాంక్షించారన్నారు. ఎందుకంటే.. వారిపై వచ్చే వ్యతిరేకత మరో పదిహేను, ఇరవై ఏళ్ళు వరకు బిఆర్ఎస్ అధికారానికి ఉండడానికి ఎటువంటి ఢోకా ఉండదని తమ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పారని వివరించారు. తమ బాస్ కాంగ్రెస్ పార్టీ నేతలను ఐదేళ్లు పాలించాలని కోరుకుంటే తాము మాత్రం కూలుస్తామని ఎందుకంటామని ఆయన ఎదురు ప్రశ్నించారు. గజ్వేల్ ఇంచార్జ్‌గా తాను ఏడేళ్లు ఉన్నాను.. దీంతో ఆ సమయంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో భూ అక్రమాలపై ఎలాంటి చర్యలకైనా తాను సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వం మీద.. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రి పొంగులేటి సహా, అందరు మంత్రుల అవినీతిని వెలికితీయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంచి చేస్తే అభినందిస్తాం.. కృతజ్ఞతలు చెబుతాం.. మాకు నిధులు ఇవ్వకుంటే మాత్రం నిలదీస్తామని ప్రభాకర్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు. మల్లన్నసాగర్ నిర్మాణానికి త్యాగం చేసింది తమ దుబ్బాక నియోజకవర్గ ప్రజలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 14 గ్రామాలు నిండా మునిగాయని.. తమకు నెత్తిమీద నీళ్ళ కుండా ఉన్నా తాగు, సాగు నీళ్ళు మాత్రం రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి కాలువలు తవ్వుకుని వేరే ప్రాంతాలకు, జిల్లాలకు నీరు తీసుకుంటుంటే తాము మాత్రం చేతులు ముడుచుకొని కూర్చుంటామా ? అని ప్రశ్నించారు. అభివృద్ధి నిధులు బడ్జెట్ సమయంలోనే ప్రతి నియోజకవర్గానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని అసెంబ్లీలో తమ లాంటి ఎమ్మెల్యేలమంతా నిలదీస్తామని స్పష్టం చేశారు.

# అధికారం లేకపోవడంతో బిఆర్ఎస్ కుయుక్తులు

## ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా చూపండి

## మాజీమంత్రి, సలహాదారు షబ్బీర్ వ్యాఖ్యలు

కామారెడ్డి : రేవంత్ రెడ్డి సర్కార్‌ను కూల్చి వేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మండిపడ్డారు. అధికారం లేకపోయే సరికి బిఆర్ఎస్ నేతలు తట్టుకోలేక పోతున్నారని అన్నారు. కొత్త వ్ఆయఖ్యలపై మంగళవారం ఉదయం స్పందిస్తూ.. అధికార దాహంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ బినామీ అని ఆరోపించారు. కేసీఆర్ మాటలనే కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో భూములను అక్రమంగా దోచుకుని.. వారి అనుయాయులకు కట్టబెట్టారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అక్రమంగా దోచుకున్న భూములను తమ ప్రభుత్వం.. వెనక్కి తీసుకుంటుందని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో అక్రమ సంపాదనతో లాభపడ్డ నేతలే తమ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనాలని వారు చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల తాటాకు చప్పుళ్లకు తాము భయపడమని వారికి వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారికి సంకెళ్లు వేసి తీరుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఎంతమందిని కొంటారో కొనాలంటూ వారికి సవాల్ విసిరారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చి ఆ కుర్చీలో కూర్చోవాలని.. తండ్రీ, కొడుకులు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరంటూ షబ్బీర్ స్పష్టం చేశారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామి కవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని చెప్పుకొచ్చారు. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని, ఆ ఖర్చును తాము భరిస్తామంటున్నారని హాట్ కామెంట్స్ చేశారు. పిల్లల నుంచి పెద్దల దాకా అందరూ కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని, కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చాక సిన్సియర్‌గా ఉంటే కుదరడం లేదని.. దురుసుగా ఉంటే ఎలా ఉంటుందో చూపిస్తానని చెప్పారు.

# వివేకా హత్యకేసులో కీలకపరిణామం

## నిందితుల్లో ఉదయ్ కుమార్ రెడ్డికి సుప్రీం నోటీసులు

## హైకోర్టులో విచారణనేటికి వాయిదా

న్యూఢిల్లీ : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు పై మంగళవారం సుప్రీంకోర్టు కీలక విచారణ జరిపింది. వివేకా హత్య కేసులో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సునీతా రెడ్డి సుప్రీంలో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందు విచారణ జరిగింది. వివేకా హత్య కేసులో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఏమిటని సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. వివేకా హత్య జరిగిన తరువాత గాయాలు కనపడకుండా కట్లు కట్టి, గుండెపోటుగా చిత్రీకరించిన వారిలో ఉదయ్ కుమార్ రెడ్డి ఒకరని సునీతా తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో సుప్రీం కోర్టు ఉదయ్ కుమార్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అవినాశ్ రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దుకు సంబంధించిన పిటీషన్లతో ఈ పిటీషన్‌ను జతచేయాలని సూచిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో ఏం జరుగుతోందని తెలంగాణ హైకోర్టు సీబీఐని ప్రశ్నించింది. గత 19 నెలలుగా సీబీఐ కోర్టులో విచారణ ఒకే దశలో ఉందని.. ముందుకు కదలడం లేదని వ్యాఖ్యానించింది. 'సీఆర్పీసీ 207 (ప్రాసిక్యూషన్ పత్రాల కాపీలను నిందితులకు అందజేయడం) దశ దాటడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుంది.. సీబీఐ సమర్పించిన హార్డ్‌డిస్క్‌లలోని మొత్తం 13 లక్షల పత్రాలలో దాదాపు 11 లక్షలు తెరవడానికి ఇంకా ఎంత సమయం పడుతుంది' అని అడిగింది. వివేకా హత్య కేసులో నిందితుడైన దస్తగిరికి కడప కోర్టు క్షమాభిక్ష పెడుతూ అప్రూవర్‌గా గుర్తించడాన్ని సవాల్ చేస్తూ.. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ భాస్కర్‌రెడ్డి, వివేకా పీఏ ఎంవీ కృష్ణారెడ్డి వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. దస్తగిరిని సాక్షిగా గుర్తిస్తూ నాంపల్లి సీబీఐ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. మొత్తం మూడు వ్యాజ్యాలపై న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. వివేకా హత్య కేసు విచారణ సీబీఐ కోర్టులో ఏ దశలో ఉందని ప్రశ్నించారు. సీబీఐ సమర్పించిన 13 లక్షల పత్రాలలో ఇప్పటివరకు దాదాపు 2.30 లక్షలు తెరిచినట్లు– న్యాయవాదులు పేర్కొన్నారు. అంటే మిగతా 11 లక్షలు తెరవడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి నిందితులకు కొత్త హార్డ్‌డిస్కులు ఇచ్చినట్లు– సీబీఐ తరపు న్యాయవాది కాపాటి శ్రీనివాస్ తెలిపారు. దస్తగిరికి క్షమాభిక్ష పెట్టడం సరికాదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. తమ పిటిషన్లపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసిందని.. పూర్తి స్థాయి వాదనలకు సమయం కేటాయించాలని కోరారు. వివేకా కుమార్తె సునీతారెడ్డి తరఫు న్యాయవాది ఎస్.గౌతమ్ వాదనలు వినిపిస్తూ.. దస్తగిరికి కడప కోర్టు ఇచ్చిన క్షమాభిక్ష కేసులో తాము ఇప్పటికే ఇంప్లీడ్ అయ్యామని తెలిపారు. అలాగే సీబీఐ కోర్టు సాక్షిగా గుర్తించిన కేసులోనూ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేస్తామని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఈ నెల 16న పూర్తి స్థాయి వాదనలు వింటామన్నారు. అలాగే హత్య కేసు విచారణను వేగవంతం చేయాలంటూ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సీజే ధర్మాసనానికి బదిలీ చేసినట్లు– తెలిపారు. తదుపరి విచారణను 16వ తేదీకి వాయిదా వేశారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోండి

## రైతులకు ఎమ్మెల్యే వివేక్ సూచన

మంచిర్యాల : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకొని మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ సీనియర్ నేత, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ సూచించారు. మంగళవారంచెన్నూర్ మండలంలోని ముత్తరావు పల్లె గ్రామంలో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు– చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన ముచ్చటించారు. రైతుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా బలపడుతున్నారని ఈ సందర్భంగా రైతులు ఎమ్మెలకు వివరించారు. రైతులు అందరికీ 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవతోనే.. మూడు సార్లు సీసీఐ పత్తి కొనుగోళ్ళు నిలిపివేసిన మళ్ళీ ప్రారంభించి రైతుల కష్టాలను దూరం చేశారని కృతజ్ఞతలు తెలిపారు.

# వేసవి దాహార్తి కోసం చలివేంద్రాలు

## మంత్రి సీతక్క ఆదేశాలతో పలు చోట్ల ఏర్పాటు

హైదరాబాద్ : వేసవి దాహాన్ని తీర్చేందుకు పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, మండల కేంద్రాల్లో భారీ సంఖ్యలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8,090 చలివేంద్రాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. వేసవి కాలంలో పనుల నిమిత్తం బయటకు వచ్చే ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ చర్యలు చేపట్టబడ్డాయి. మంత్రి సీతక్క స్పష్టమైన ఆదేశాలతో పీఆర్ఆర్డీ అధికారులు గ్రామాల నుంచీ రద్దీ ప్రాంతాల వరకు ప్రతి చోట చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు విరివిగా ఈ సేవలను వినియోగించుకుంటుండగా, మంత్రి సీతక్క విస్తృతంగా చలివేంద్రాల ఏర్పాటు–పై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా పీఆర్ఆర్డీ శాఖ ముందస్తుగా చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలోని 31 జిల్లాల కలెక్టర్లకు ఒక్కో జిల్లాకు రూ. కోటి చొప్పున పీఆర్ఆర్డీ సొంత నిధుల నుండి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి. ఈ నిధులను అత్యవసర తాగునీటి అవసరాల కోసం ఖర్చు చేయాలని, మిషన్ భగీరథ నుండి నీరు అందని సందర్భాల్లో ప్రజలకు సమస్యలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఫైనాన్స్ శాఖ నుండి ప్రత్యేక నిధుల మంజూరుపై అనుమతులు ఇచ్చినప్పటికీ, వాస్తవంగా నిధుల విడుదల జరగలేదని అధికారులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం పీఆర్ఆర్డీ సొంత నిధుల ఆధారంగా తక్షణ అవసరాలను తీర్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ వేసవిలో గ్రామీణ ప్రజలకు తాగునీటిలో ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పీఆర్ఆర్డీ స్పష్టం చేసింది.

# ఎసిబి వలలో అర్బన్ బయోగైవర్సిటీ అధికారి

హైదరాబాద్ : ఎసిబికి మరో తిమింగలంచిక్కింది. లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ– డిప్యూటీ– డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ ఏసీబీ వలకు చిక్కారు. రూ.70 వేలు లంచం తీసుకుంటూ పట్టు–బడ్డారు. శ్రీనివాస్.. చార్మినార్ జోన్ ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో చాంద్రాయణగుట్ట సర్కిల్‌లో అర్బన్ బయో డైవర్సిటీ– వింగ్‌లో రూ. 45 లక్షల మొక్కల కాంట్రాక్ట్‌కు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ దగ్గర నుంచి శ్రీనివాస్ రూ.2,20,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రూ.70,000 లంచం తీసుకుంటు–ండగా ఆయన్ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టు–కున్నారు.

# యూట్యూబ్ జర్నలిస్టుపై ఇసుక మాఫియా దాడి

ముంబై : యూట్యూబ్ చానెల్ కోసం పని చేస్తున్న ఒక మహిళా జర్నలిస్ట్‌పై మహారాష్ట్ర సముద్ర తీర రత్నగిరి జిల్లాలో ఇసుక మాఫియా దాడి చేసినట్లు పోలీసులు మంగళవారం వెల్లడించారు. ఈ సంఘటన ఆదివారం జరిగిందని అధికారి ఒకరు తెలిపారు. స్వాతిహద్కర్‌గా గుర్తించిన బాధితురాలు చిప్లన్‌లో ఒక నదిలో అక్రమంగా ఇసుక తవ్వకం పని వీడియోల చిత్రీకరణకు వెళ్లినట్లు– ఆయన తెలియజేశారు. 'ఆ ప్రదేశంలో ఇసుక మాఫియాసభ్యులు కొందరు ఆమెపై దాడి చేశారు. దానితో ఆమెను హుటాహుటిని ఒక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు' అని ఆయన చెప్పారు. స్వాతి హద్కర్ అంతకుముందు చిప్లన్ ప్రాంతంలో అక్రమ ఇసుక తవ్వకం వ్యవహారాల గురించి పలు వార్తా కథనాలు రాశారని ఆయన తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులపై పోలీసులు చిప్లన్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేశారు. దర్యాప్తు సాగుతోంది. 2023 ఫిబ్రవరిలో 'మహానగరి –టైమ్స్' జర్నలిస్ట్ శశికాంత్ వారిషె (48) రత్నగిరి జిల్లా రాజాపూర్‌లో ఒక భూమి డీలర్ నడిపిన ఒక ఎస్‌యువి కిందపడి మరణించారు. ఆయన నిందితునిపై వ్యాసం రాశారని, దానితో నిందితుడు ఆగ్రహించాడని పోలీసులు తెలిపారు.

## పురుగుల మందు తాగి అక్కాచెల్లెళ్ల ఆత్మహత్య

హైదరాబాద్ : సికింద్రాబాద్ పరిధిలోని కార్ఖానాలో విషాద సంఘటన చోటు–చేసుకుంది. వీణ(60), మీనా(59) అనే ఇద్దరు అక్కాచెల్లెళ్లు.. ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. ఇంట్లోకి వెళ్లి మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఐదు రోజుల క్రితమే వారిద్దరు ఆత్మహత్య చేసుకున్నట్లు– పోలీసులు గుర్తించారు. అయితే, వారి చావుకు కారణం తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

# సంపాదకీయం

## రష్యా బాటలోనే..
# ట్రంప్ యుద్ధం !

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగు తుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్న వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్ధానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై భారత్ ఆచితూచి అడుగేస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ విషయమై జాగరూకతతో వ్యవహరించడం కూడా ముఖ్యమే. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఈ యుద్ధ విరామంతో, ఆయనను ఆర్థిక వివేకం కలిగి ఆలోచన చేస్తే ఆయనతో పాటు..ప్రపంచ దేశాలకు కూడా మంచిదే. కానీ ఇలాగే సుంకాల యుద్ధం కొనసాగిస్తే...దానికి ఫలితం కూడా అనుభవించక తప్పదు. ట్రంప్ విధానాలతో ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెడుతోందని ఆర్థికవేత్తలు చాలా మంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తోందని కూడా పలువురు ఘంటాపథంగా చెబుతున్నారు.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం



### మండుటెండలతో అధిక వాడకం

అమరావతి : ఎపిలో ఇటీవల విద్యుత్ కోతల కారణంగా ఉత్పత్తి కూడా తగ్గడంతో సరఫరాలో తీవ్రిబ్బందులు తప్పడం లేదు. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగు తూ వచ్చాయి. మార్చిలో గణనీయంగగా పెరిగిన ఎండలతో ఇనియోగం ఆ మేరకు పెరిగింది. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. కోతలతో పాటు వినియోగం తగ్గించాలని సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్‌శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో పలు చోట్ల 40 డిగ్రీలకు చేరువవుతోంది. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక మే నెలలో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగంటడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రతకు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పర్యావరణ విధ్వంసం పట్టని ప్రజలు

**పెరుగుతున్న ఎండలతో జనం అవస్థలు**

**మొక్కలు నాటాలన్న స్పృహ లేని సమాజం**



న్యూఢిల్లీ : పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగి పోతున్నాడు. ఎండ వేడిమి, వడ గాడ్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉత్తరభారతం అయితే క్రమంగా నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే.. ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుండ టంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగ నుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాల్సిఉంది. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో ఉండడం వల్లనే చెట్లను నరికేస్తున్నా చోద్యం చూశారు. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటి కాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. ఇకపోతే ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికే స్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతు న్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు రెండు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవుతుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నద అలవాటు కావాలి. మొక్కలను పెంచడం మన బాధ్యత కావాలి.

# అటకెక్కిన మొక్కల పెంపకం


**ఎక్కడా కానరాని నర్సరీల హడావిడి**

**సామాజిక అడవుల బాధ్యతను విస్మరించిన మంత్రి**

నిజామాబాద్ : తెలంగాణలో చేపట్టిన హరితహారం మంచి ఫలితాలు ఇచ్చింది. అయితే అందులో మంచిచెడులను విశ్లేషించి ముందుకు సాగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఎక్కడా ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొక్కలను నాటాలని సోషల్ ఫారెస్ట్, ఈజీఎస్ శాఖల అధికారులు దృఢనిశ్చయంతో గతంలో పనిచేశారు. కోతులు వాపస్ పోవాలన్న కెసిఆర్ నినాదాం కూడా బాఆనే పనిచేసింది. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. మానవజాతి మనుడగకు చెట్లు సజీవసాక్ష్యం. వృక్షాలు అంతరించడం వల్లనే సరైన వర్షాలు కురువడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. వరుణ దేవుడు కరుణించడంతో చాలాచోట్ల నాటిన మొక్కలు జీవం పోసుకున్నాయి. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇది నిరంతరాయంగా కొనసాగాలి. దీనికి పెద్దపీట వేయాలి. హరితహారాన్ని ఒక మహోత్తర ఉద్యమంగా ముందుకు తీసుకెళ్ళాలని కెసిఆర్ సన్నాహాలు చేసారు. మొక్కలు నాటించి ఈజీఎస్ కూలీల ద్వారా నాటిన మొక్కల చుట్టూ రక్షణ కంచెలు సైతం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసారు. గత హరితహారంలో పాఠశాల, ప్రభుత్వ దవాఖాన, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరుపట్టేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో వివిధ శాఖల ఆధ్వర్యంలో పండ్లు, పూలు, అటవీ, మిశ్రమ జాతి మొక్కలతో ఇతర మొక్కల పెంపకాన్ని చేపట్టింది. వన విభాగం కింద ఒకటి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను నెలకొల్పి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీల్లో పండ్ల విభాగంలో జామ, ఉసిరి, నిమ్మ, బొప్పాయి, కర్జూరా, ఫ్లవరింగ్, సాధారణ మొక్కలు కానుగ, చింత, నీలగిరి, కుంకుడు, వెదురు, వంటి మొక్కలు పెంచారు. నర్సరీలో ఉన్న మొక్కలకు నీరుపట్టి బతికించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుంటూ, ఆయా నర్సరీ బాధ్యులకు ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తూ, వాటిని సందర్శిస్తూ, మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే జూలైలో కార్యక్రమం ప్రారంభం అయ్యేది. కానీ అటవీశాఖ మంత్రిగా కొండా సురేఖ అడవుల రక్షణ పెంపకంపై ఎక్కడా శ్రద్ధ పెట్టడం లేదు. నిరంతరాయంగా మొక్కలు పెంచే విధంగా కార్యాచారణ చేయడం లేదు. దీంతో మొక్కల పెంపకం అటకెక్కింది.

# మౌనం గొప్పతనం

సంభాషణలే మన ఆలోచనలను తీర్చిదిద్దుతాయి. అయితే, మనకు తెలియని ప్రపంచం మౌనంలో, నిశ్శబ్దంలో ఉందనే సంగతిని మనం గమనించం. ఇక మౌనం అంటే మాట్లాడకుండా ఉండటం అనుకుంటారు. కానీ, అది నిజం కాదు. మౌనం అనేది మనల్ని మన మనసులో గూడుకట్టుకుపోయిన భావాలను గమనించేలా చేస్తుంది. అలా మన ఆలోచనల్ని పరిశీలిస్తున్న కొద్దీ అవి మన భావోద్వేగాల్ని ఎలా ప్రేరేపిస్తున్నాయో, మన ప్రవర్తనను ఎలా నడిపిస్తున్నాయో తెలుస్తుంది. మన అంతరంగంలోకి మనం తొంగిచూసుకుంటే లోలోతుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికివస్తుంది. మౌనం ద్వారానే మన చెవులు వినలేని దానిని మనం వినగలుగుతాం. కాబట్టి, కేవలం మాట్లాడకపోవడమే మౌనం కాదు. మన అంతరంగాన్ని వినడం అలవాటు చేసుకుంటే మౌనం గొప్పతనం నెమ్మదిగా అర్థమవుతుంది. అది మనల్ని విశ్వ సందేశాన్ని వినేలా చేస్తుంది.



ఆధ్యాత్మికం

## భగవతి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** విద్యాసంవత్సరం ముగింపు సందర్భంగా స్థానిక భగవతి పాఠశాలలో ప్రీప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు, డైరెక్టర్ బి. విజయలక్ష్మి పాల్గొని జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా కేజీ2 తరగతి నుండి 1వ తరగతికి వెలుతున్న విద్యార్థులందరికి తమ ప్రీప్రైమరి విద్య పూరైన సందర్భంగా గ్రాడ్యుయేషన్ దుస్తులు ధరించి సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా రమణరావు మాట్లాడుతూ విద్యార్థి దశలలో ప్రీప్రైమరి తరగతి ఎంతో ముఖ్యం అని అన్నారు. ఈ తరగతులలో విద్యార్థులంతా ఆడుతూ పాడుతూ కల్మషం లేకుండా విద్యనభ్యసిస్తారని అన్నారు. ఆ దశను దాటి ప్రైమరి దశను చేరుకొని తమ విద్యాభివృద్ధిని కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరు గ్రాడ్యుయేషన్ దుస్తులలో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ 48వ డివిజన్ మాజీ కార్పొరేటర్ డి అనూప్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జయంతి అపార్ట్మెంట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి హెల్త్ చెక్ అప్ చేయించుకున్నారు. మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్ , ఏఎన్ ఎం పులమ్మ, నర్సులు, సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగింపు

**- జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు**

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్): అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ఆర్మీ రిక్రూట్మెంట్ 2025-26 సంవత్సరానికి అగ్నిపథ్ పథకం కింద అగ్ని వీర్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ గడువును అధికారికంగా ఏప్రిల్ 25 వరకు పొడిగించడం జరిగిందని, ఆశా వాహ అభ్యర్థులు దేశ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఈ గడువు పొడగించారని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 25 లోగా వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ చిత్రకళా దినోత్సవ వేడుకలు

**- ప్రభుత్వం చిత్ర కళాకారులను ఆదుకోవాలి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** చిత్ర కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని పెద్దపల్లి జిల్లా ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిప్పకుర్తి సత్యనారాయణ కోరారు. ప్రపంచ చిత్రకళా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చిత్రకళాకారుల సమస్యలను కార్మిక సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తమ సమస్యలను పరిష్కరించాలనిసత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మల్లెబోయిన మోహన్, ఆరెపల్లి దేవరాజ్, కొత్తూరి మోహన్, మాతంగి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు

**- త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు

# కట్టుదిట్టమైన కార్యాచరణ

- ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి లబ్ధిదారుల జాబితా సేకరించాలి
- ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల తుది పరిశీలన
- ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరమ్మ ఇండ్ల పథకం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, మనకు వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పై ప్రత్యేక ప్రాధాన్యత కేటాయించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హత ఉండి ఇంటి స్థలం ఉన్న దరఖాస్తుల సంఖ్య ప్రాతిపదికగా సదరు గ్రామాలకు, వార్డులకు ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామాలు, వార్డులలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి, అర్హుల జాబితాలో నుంచి మొదటి విడత మంజూరు చేసేందుకు గ్రామానికి అలాట్మెంట్ చేసిన ఇండ్ల సంఖ్యకు 25 శాతం బఫర్ తో లబ్ధిదారుల ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి 25 శాతం బఫర్ తో ప్రతి గ్రామానికి/ వార్డుకు అలాట్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారుల జాబితా వివరాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీల నుంచి సమాచారం రాకపోతే సంబంధిత ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఎంపీడీఓ లకు సూచించారు.ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడి ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు మరో




సారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని, ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. మే 1,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికిస్తామని, జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యుల తుది ఆమోదంతో మే ఐదు లోపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందించడం జరుగుతుందని అన్నారు.మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ కమిటీ లో నుంచి జాబితా తెచ్చుకునే అంశంలో అధికారులు, ఆర్డిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభా పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఈనెల 27న బిఆర్ఎస్ నిర్వహించే రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం మాజీ జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.....2001లో కరీంనగర్ నుండి మొదటి సింహ గర్జనతో మొదలై 14 సంవత్సరాల తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని కోట్లాదిమందితో ఉధృతం చేస్తూ బోధించు, సమీకరించు, పోరాడు అన్న అంబేద్కర్ సిద్ధాంతాన్ని అమలు చేసి తెలంగాణాను సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పార్టీ స్థాపించి 25 ఏండ్లు గడుస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ రజతోత్సవ సభను ఎల్కతుర్తిలో ఈనెల 27న ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రజతోత్సవ సభకు మానకొండూర్ నియోజకవర్గం నుండి 10,000 మందిని సమీకరించాలన్న పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.ప్రత్యేక వాహనాల ద్వారా సభకు జనాలను తీసుకెళ్ళేందుకు ఆరు మండలాల్లోని ప్రతి గ్రామానికి పార్టీ ఇంచార్జిలను నియమించామని ఎటువంటి డబ్బులు ఆశించకుండా స్వచ్ఛందంగా సభకు రావడానికి ప్రజలు సిద్ధంగా ఉండంతో సభను బిఆర్ఎస్ కుంభమేళాగా భావిస్తున్నామని తెలిపారు. ఆ రోజున ప్రతీ గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసి వాహనాలు ప్రారంభమై మానకొండూర్ నుండి సభవరకు నాలుగు జిల్లా వాహనాలతో దారి పొడుగునా



రద్దీ ఏర్పడి సమ్మక్క సారలమ్మ జాతరను తలపించే విధంగా రజతోత్సవ సభ జరగనున్నదని తెలుపుతూ అందరు సమయానికి తరలి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్ ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, రెడ్డి సంపత్ రెడ్డి, మల్లయ్య, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పిట్టల మధు, నెల్లి మురళి, నెల్లి శంకర్, గుర్రం కిరణ్ గౌడ్, పిండి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు...

**- ప్రిన్సిపాల్ డాక్టర్. బీ రమేష్**






**జమ్మికుంట ఏప్రిల్ 15 (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడవద్దని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బీ రమేష్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల యాంటి డ్రగ్స్ కమిటి ఆధ్వర్యములో ప్రిన్సిపాల్ డాక్టర్. బి. రమేష్ అధ్యక్షతన యాంటి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ కు బానిసై జీవితాలను నాశనం చేసుకొవద్దన్నా రు. కాగా అనంతరం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా పూలే మహానీయుల జయంతిని పురస్కరించుకోని ఇటీవల నిర్వహించిన రంగోళి, వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. ఓదేలు కుమార్, యాంటి డ్రగ్స్ కమిటీ కో-ఆర్డీనేటర్ సీ. రాజ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఈ రవి. ఎల్. రవీందర్, అధ్యాపకులు డాక్టర్. గణేష్, డాక్టర్. మాధవి, డాక్టర్. శ్యామల, డాక్టర్ రాజేంద్రం, కిరణ్ కుమార్, ఉమా కిరణ్ , అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## నిత్యవసర వస్తువుల పంపిణీ

**- నిజమైన పేదలకు సాయం చేయడం సంతోషకరమైన విషయం**

**- ఐఎన్టియూసి ఆర్.జి -త్రీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి**







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 15:** ఐన్టియుసి అర్జీ-త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న మూడు నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మేము నిర్వహిస్తున్న కార్యక్రమాలు పత్రికల, సామాజిక మాధ్యమాల చూసి పేదవారి సహాయం చేయాలనే సంకల్పంతో ఈరోజు ఐఎన్టీ యూసి ఆర్.జి -త్రీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి అభినందనీయమని తెలిపారు.అంతరం కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,సింగరేణి యువబలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో నిజమైన పేదలను గురించి సహాయం చేయడం మమ్ములను చలిచివేసింది. అందులో భాగంగా ఈరోజు నేను నా పుట్టిన రోజు సందర్భంగా నా వంతుగా సహాయం చేస్తానని గంట వెంకటరమణ రెడ్డి కి తెలపడం జరిగింది. ఇతరులు కూడా మీ శుభకార్యాలలో పెద వారికి సహాయం చేసే విధంగా ఆలోచించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మారుతి యాదవ్, ఐఎన్టియుసి సెంట్రల్ నాయకులు బెల్లం శ్రీనివాస్,బత్తుల రమేష్, పన్నూరు మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, వేముల తిరుపతి, అనవేన శ్రీనివాస్, శంకర్ ముదిరాజ్ ,కోట నికిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి విఫలం

- 16నెలలుగా తెలంగాణ చౌక్ రోడ్డు పూర్తి చేయలే
- మంత్రి హోదాలో పైసా పని చేయని ఎమ్మెల్యే
- మండల ప్రజల చైతన్యంతోనే మార్పు మొదలు కావాలే
- 40ఏండ్లు అధికారం ఇచ్చిన ప్రజల గురించి ఆలోచించాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి (ది క్రైమ్ న్యూస్), ఏప్రిల్ 15:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలల కాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. రామగిరి మండలం సెంటనరీకాలనీ తెలంగాణ చౌక్ లో అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపల్లి కాటారం వరకు డీఎంఎఫ్టీ ద్వారా రూ. 300కోట్ల నిధులు మంజూరీ చేయించి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. 70 నుంచి 80శాతం రోడ్లు పనులు పూర్తి కాగా టెన్‌మీటర్స్‌అని కొంత ఏరియా, గ్రామాల్లో సెంటర్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీల పనులు తీసుకురావడంతో 20శాతం పనులు మిగిలిపోయాయని అన్నారు. అయితే తెలంగాణ చౌక్ వద్ద చేపట్టిన కల్వర్టు వద్ద రోడ్డు పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, మంథని ఎమ్మెల్యే ఈ రహదారి గుండానే రాకపోకలు సాగిస్తున్నా పూర్తి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్, సంబంధిత శాఖ ఈఈలతో మాట్లాడితే బిల్లులు రాక పనులు చేయలేకపోతున్నామని చెబుతున్నారని, కనీసం బిల్లులు ఇప్పించి పనులు పూర్తి చేయించకపోవడం సిగ్గు చేటు అన్నారు. 16మాసాల క్రితం శిలాఫలకం వేసిన పనులు పూర్తి చేయకుండా మళ్లీ మంత్రి శిలాఫలకాలు వేస్తున్నాడని, కమాన్‌పూర్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని ఆయన విమర్శించారు. ప్రజలు ఓట్లు వేస్తనే మంత్రి పదవి వచ్చిందనే విషయాన్ని మంథని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. 16నెలలుగా రోడ్డు పూర్తి చేయనందుకు మంథని ఎమ్మెల్యే సిగ్గుపడాలన్నారు. మంత్రి పదవి వచ్చిన తర్వాత 16సార్లు విదేశాలకు వెళ్లిన మంథని ఎమ్మెల్యే రాష్ట్రాన్ని ఇతర దేశాల్లాగే తీర్చిదిద్దుతానని మాట్లాడుతున్నాడని, ముందు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. బుల్లెట్ ప్రూఫ్, నల్ల అద్దాల కార్లతో తిరుగడమంటే ప్రజలను, సమస్యలను చూడకుండా వెళ్లడం కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి పెద్ద పదవి వస్తే ఆ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు అక్కడి ప్రజలకు మేలు చేసే పనులు చేస్తారని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధ జరుగకపోగా ఒక్క పైసా ప్రజలకు ఉపయోగపడే పని చేయలేదని, 16మాసాల్లో 16మందికి ఉద్యోగ కల్పించకపోగా ఒక్క ఇండస్ట్రీ కూడా స్థాపించే ఆలోచన చేయాలన్నారు. ప్రజల ఓట్లేసి గెలిపిస్తే ఆ ప్రజల కోసం అనునిత్యం పనిచేయాలే కానీ వారిని ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. 16నెలల కాలంలో ఈ రోడ్డు పనులను పూర్తి చేయలేదని, ఓడేడ్ బ్రిడ్జి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. దేశాలు తిరుగుడు మానుకుని ప్రజల సమస్యల గురించి ఆలోచన చేయాలని హితవు పలికారు. ఎన్నికలు వస్తేనే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవడం ఎమ్మెల్యేకు అలవాటు అయిందని, ఆయన నీతిని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఓటు విలువ తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, మన ఓటును మనమే వేసుకోవాలని అన్నారు. మనలో చైతన్యం వస్తే అభివృద్ధి జరుగుతుందని, ఎంతో చైతన్యం ఉన్న రామగిరి మండలం నుంచి నియోజకవర్గంలో మార్పు మొదలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరిచి 40ఏండ్లుగా ఓట్లేసి అధికారం, పదవులు ఇస్తున్న మంథని ప్రజల గురించి ఆలోచన చేయాలని, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కమాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రామగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మాదరవైన కుమార్ యాదవ్, తాజా మాజీ పన్నూర్ సర్పంచ్ అల్లం పద్మ-తిరుపతి, వేగోళపు మల్లయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాపుర బోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసిపి రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** ఇరవై రెండవ డివిజన్ సుభాష్ నగర్ లో సుడా నిధులు 20 లక్షలతో నిర్మించే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి ఆరేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ముప్పై సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ ధ్వంసమైపోవడం వల్ల మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తుందని వర్షాలు పడ్డప్పుడు పైనుండి వచ్చే వరద నీరు ఇండ్లల్లోకి వస్తున్నాయని స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్, స్థానిక నాయకులు దండి రవీందర్, ముల్కల కవిత తదితరులు మాదృష్టికి తీసుకొచ్చి ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తప్పకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరగా సుడా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్, ఈఈ రొడ్డ యాదగిరి, ఎసిపి వేణు గోపాల్, టిపిఎస్ సంధ్య, కాంట్రాక్టర్ పంజాల వెంకన్న, పులి సుమన్, గౌస్ ఖాన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రాములోరి పెద్ద రథోత్సవం

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ సీతారాముల పెద్ద రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పూజారి రామాచారి, సత్యనారాయణ చార్యులు. కమలాపూర్ అత్యంత వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం మరియు తొమిది రోజులు చిన్న శేష వాహన సేవతో పాటు పదవ రోజున అత్యంత వైభవంగా పవిత్రమైన ప్రజలు భక్తి శ్రద్ధలతో వేలాదిమంది మంది పాల్గొనే పెద్ద రథోత్సవం పై శ్రీ సీతరాములు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు రథోత్సవంలో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు. శ్రీ సీతారాముల భక్తుల కు ఎటువంటి అవాంఛనాలకు ఉరికాకుండా పోలీస్ సిబ్బంది తగు చర్యలు పాటించారు, భక్తులకు ఉచిత మజ్జిగ త్రినేత్ర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ అందజేశారు, మరియు భక్తులకు శ్రీరామతీర్థం అందజేసిన కోట శీను, కోట చందు దంపతులు శ్రీరామతీర్థం వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శనం చేసుకున్నారు...



## ఏప్రిల్ 29 లోపు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఏప్రిల్ 29 లోపు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీ నుంచి టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ 42 రోజుల సమ్మర్ ట్రైనింగ్ కోర్స్ శిక్షణ పొందేందుకు ఏప్రిల్ 17 నాటికి 18 నుంచి 45 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు , సెకండరీ స్కూల్ సర్టిఫికెట్, లోయర్ గ్రేట్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ నుంచి దరఖాస్తులను, అడ్మిషన్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 29లోగా ఆయా దరఖాస్తులను ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం కరీంనగర్ నందు అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ పంపిణీ చేసే సన్న బియ్యంపై అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ పంపిణీ చేసే సన్న బియ్యంపై అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలక్ నగర్‌కు చెందిన ఓ వ్యక్తి రేషన్ షాపులో సన్నబియ్యం అని చెప్పి ప్లాస్టిక్ బియ్యాన్ని ఇస్తున్నారని రేషన్ షాప్‌లో జర పైలం అని సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తూ వీడియోలు పంపాడని, ఈ ప్రచారం ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చే ఉద్దేశంతో తప్పుడు వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీని వల్ల రేషన్ బియ్యం తీసుకునే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ఈ అసత్య ప్రచారం వలన ప్రజాశాంతికి భంగం కలిగి గొడవలు జరిగే ప్రమాదం ఉందని సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## ఎల్ఓసీ అందజేత



**ముత్తారం.ఏప్రిల్.15.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన మహమ్మద్ చాంద్ పాషా ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల కొరకు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా వారికి 2,00,000 ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహాయకుడు మంగళవారం వారి కుటుంబ సభ్యులకు హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కుని అందజేశాడు. ఎల్ఓసీ మంజూరుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు చాంద్ పాషా,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## డీ టి ఎఫ్ మండల శాఖ నూతన కమిటీ నియామకం...

**- అధ్యక్షునిగా సదాశివ్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతిరెడ్డి**





**హుజరాబాద్ ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సైదాపూర్ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ సందర్భంగా సైదాపూర్ మండల శాఖ ఎన్నిక కోసం ఎన్నికల పరిశీలకులుగా బొంగానీ రమేశ్ రాష్ట్ర కౌన్సిలర్, వోడ్నాల రాంకిరణ్ రాష్ట్ర కౌన్సిలర్ లు వ్యవహరించారు. అలాగే వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఏరియర్స్ ఇస్తూ, పి ఆర్ సి అమలు చేయాలని, ట్రెజరీలలో పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని కోరారు. అనంతరం సైదాపూర్ మండల శాఖకు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడుగా ఎం. సదాశివ్, ఎల్ ఎఫ్ ఎల్, హెచ్ ఎం పి ఎస్, అమ్మనగుర్తి, ఉపాధ్యక్షులుగా టి సత్యనారాయణ, జడ్.పి.హెచ్.ఎస్ ఎక్లాస్పూర్, పి ప్రతిమ వెంకెపల్లి, ప్రధాన కార్యదర్శిగా బి తిరుపతిరెడ్డి ఎస్ ఏ( మాస్ జడ్.పి.హెచ్.ఎస్ దుద్దెనపల్లి, కార్యదర్శులుగా కె. గిరిధర్ ) జడ్.పి.హెచ్.స్ వెంకెపల్లి, కె వెంకటరమణ ఎస్ జి టి పి ఎస్ గొల్లగూడెం, ఆడిట్ కమిటీ కన్వీనర్ సిహెచ్ భాగ్యలక్ష్మి దుద్దెనపల్లి, జిల్లా కౌన్సిలర్స్ సభ్యులు బి అజయ్ కుమార్, దుద్దెనపల్లి, బాంగాని రమేశ్ ఎస్ యు టి రాయికల్, వాడ్నీల రాంకిరణ్ జడ్పీహెచ్ఎస్ వెంకెపల్లి, బుర్రు శ్రీనివాస్ ఎస్జిటి పిఎస్ ఎక్లాస్పూర్ లు ఎన్నికైనట్లు రామ్ కిరణ్, రమేష్ లు ప్రకటించారు. కాగా సదాశివ్, తిరుపతి రెడ్డి ఎన్నిక పట్ల పలు ఉపాధ్యాయులు, డిటిఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## పరిపాటిని పరామర్శించిన గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు



**జమ్మికుంట ఏప్రిల్ 15 (ది క్రైమ్ న్యూస్):** సీనియర్ రాజకీయ నాయకులు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి కుమార్తె ఇటీవల అమెరికాలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని మంగళవారం పరిపాటి రవీందర్ రెడ్డి స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్ని ప్రమాధాలు జరిగినపుడు నివారణ పై అవగాహన

**- మంథని అగ్నిమాపక అధికారి శివ శంకర వర ప్రసాద్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 15:** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండు వ రోజు సందర్భంగా ఆర్టిసి బస్ డిపో నందు మేనేజర్ సిబ్బందికి మంథని అగ్నిమాపక అధికారి శివ శంకర వర ప్రసాద్ అగ్ని ప్రమాధాలు జరిగినపుడు ఎలా నివారణ చేయాలో ఆర్టిసి బస్సు లో ప్రయాణికులకు ప్రయాణం చేసేటపుడు ఏదైనా ప్రమాదం సంబవించినచో సిపిర్ ఎలా చేయాలో డ్రైవర్స్ కి, కండాక్టర్ లకు అవగాహన కలిగించటం జరిగింది. అదే విధంగా బస్సు స్టాండ్‌లో కూడా ప్రయాణికులకు అగ్నిమపాక నివారణ కర పత్రాలు పంచుకుంటూ నివారణ పై అవగాహన కల్పించటం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సిబ్బంది లీడింగ్ ఫైర్ మన్ మేడ దేవేందర్, ఫైర్ మన్ నరేందర్, రఘు, డ్రైవర్ రమేష్, నాగరాజు పాల్గొనటం జరిగింది.

# కమలాపూర్ పట్టణ వైశ్య సంఘం ఆధ్వర్యంలో పులిహోర మజ్జిగ వితరణ





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవోపేతంగా జరిగే శ్రీ సీతా రాముల కళ్యాణోత్సవం మరియు 9 రోజులు చిన్న శేష వాహన సేవతో పాటు 10 వ రోజున అత్యంత సుందరంగా, పవిత్ర మైన భక్తి ప్రపత్తులతో వేలాది మంది పాల్గొనే పెద్ద రథంపై శ్రీ సీతారాముల ఉరెరిగింపు కార్యక్రమం ఈరోజు అత్యంత వైభవంతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించినది. శ్రీ సీతారాములు పెద్ద రథోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కమలాపురం మండల వైశ్య సోదరుల సహాయము మరియు సేవలతో భక్తులకు పులిహోర ప్రసాదం, మంచి నీరు మరియు చల్లని మజ్జిగ వితరణ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిలుగా విచ్చేసిన సీఐ హరికృష్ణ, ఎంపీడీవో గుండె బాబు, కమలాపురం వైశ్య సంఘ గౌరవ అధ్యక్షులు శ్రీ నూక సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షులు శ్రీ కొనిశెట్టి మునిందర్ , జిల్లా వైశ్య నాయకులు దొడ్డ రమేష్, హన్మకొండ జిల్లా వాసవి క్లబ్ సభ్యులు శ్రీ చకిలం రాజేశ్వర్ రావు, వెనిశెట్టి రఘు, రామానుజం మరియు మాదంషెట్టి సంపత్‌తో పాటు స్థానిక వైశ్య సోదరులు శింగిరికొండ యుగంధర్, భూపతి శివశంకర్, నూక వీరభద్రయ్య,దొంతుల నాగేశ్వర్ రావు,కంభంపాటి ప్రసాద్, కంభంపాటి సాంబ శివుడు, వెనిశెట్టి శివకుమార్, వెనిశెట్టి పున్నం చందర్, మాడిశెట్టి సంపత్,భూపతి రఘురాం, నంగునూరి సాగర్ బాబు మరియు వెనిశెట్టి విజయ కుమార్‌లతో పాటు గురుమాత, సంఘము యొక్క అన్ని సేవ కార్యక్రమాలలో ముందుండి సేవలను అందించే మహిళా వైశ్య పెద్దమ్మ వెనిశెట్టి కనక లక్ష్మి తో పాటు సోదరీ మణులు భూపతి ధనలక్ష్మి, శింగిరి కొండ వెంకట లక్ష్మి, నూక వనమాల, భూపతి ధన లక్ష్మి, నంగునూరి శ్రీలత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాలు విజయ వంతం చేసినారు..

# కమ్యూనిటీ పోలీస్ పై అవగాహన కల్పించిన ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లిలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గ్రామస్తులకు కమ్యూనిటీ పోలీస్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.... ఎండాకాలంలో రాత్రుళ్ళు ఎక్కువగా దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని కాబట్టి గ్రామస్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా సరైన మార్గాన్ని ఎంచుకుని, గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటితో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులలో ఏదైనా సమస్య ఎదురైనచో డయల్ 100 ఉపయోగించుకుంటే పోలీసులు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాత్యాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ ప్రజలకు సూచించారు.

# కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష

**• ప్రతి అధికారి తన విధులను నిబద్ధతతో సమర్థవంతంగా నిర్వహించాలి: ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**






**మహబూబాబాద్, ప్రతినిధి ఏప్రిల్ 15 (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మంగళవారం సాయంత్రం టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ నిర్వహిస్తున్న అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం అంగీకరించదగినది కాదని, ప్రతి కేసు విచారణలో చార్జ్‌షీట్లను నిర్దేశిత కాల వ్యవధిలో న్యాయస్థానాలకు సమర్పించాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు. అలాగే కోర్టు విచారణకు సంబంధించి సాక్షుల హాజరును నిర్ధారించడంలో బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిందిగా స్పష్టం చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లతో సమన్వయాన్ని మెరుగుపరచి కేసుల పరిష్కార వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనుమానితులను కోర్టుకు హాజరు పరచే సమయంలో వారిని సురక్షితంగా, సమయానికి న్యాయస్థానాలకు తరలించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు డ్యూటీలలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠినంగా వ్యవహరించబడుతుందని హెచ్చరించారు. న్యాయస్థానాల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే ప్రతి అధికారి తన విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కోర్టు డ్యూటీల నిర్వహణలో పటిష్టత తీసుకురావాలని, న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిసిఆర్బి డిఎస్పీ గంగ్రతి మోహన్, డిసిఆర్బి సీఐ సత్యనారాయణ, రూరల్ సీఐ సరవయ్య పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు వినతి

**• రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని హామీ • ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

**మహబూబాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు బరువు తగ్గడం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామ దినచర్యలు, ఒత్తిడి తగ్గించే పద్ధతులు మరియు మరిన్ని అంశాలపై తరగతులు నిర్వహిస్తూ చక్కని ఆరోగ్యాన్ని అందించే వెల్నెస్ సెంటర్ను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు మరియు ఆరోగ్యాభిలాషులు మొదలైనవారి సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్ అవసరం ఉన్నది. ఇలాంటి కేంద్రం ఇక్కడ లేనందున తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, హనుమకొండ కు వెళ్లవలసి వస్తుంది, ఈ కారణంగా వారు తీవ్ర వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తున్నదని, సదుపాయాన్ని ఉపయోగించుకోవాలంటే తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ వెల్నెస్ సెంటర్లను ఆశ్రయించడం వలన ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవ్వాల్సి వస్తుందని, కనుక జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు మరియు సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు తెలియపరచి, ప్రభుత్వ ఉద్యోగుల మరియు రిటైర్డ్, పాత్రికేయుల కుటుంబాల ఆరోగ్యాలను కాపాడుడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు అందించిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వెంటనే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వెల్నెస్ కేంద్రం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కాంట్రీబ్యూటరి పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే ముబీన్ అహ్మద్, మున్సిపల్ ఎంప్లాయిస్ జేఏసీ కమిటీ నాయకులు సింగు రమేష్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రఫిక్, మున్సిపల్ ఎంప్లాయిస్ ప్రతినిధి భారత రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# భీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**• గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి • మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 15: ఛలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మంథని నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. కాటారం మండల కేంద్రంలో మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమెల మండలాలకు చెందిన బీర్ఎస్ పార్టీ నాయకుల తో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దిశ నిర్దేశం చేశారు.అనంతరం భీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరం లో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఎప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు,మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండా ను ఆవిష్కరించాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసు పాలవుతోందని విమర్శించారు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు, కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు, ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు, ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలన్నారు....



# రైస్ మిలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రవిచంద్ర



**మహబూబాబాద్, ప్రతినిధి ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా డిఎస్ రవిచంద్ర మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దశాబ్దకాలంగా జిల్లా రైస్ మిలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న డిఎస్ రవిచంద్ర మహబూబాబాద్ లో మంగళవారం జరిగిన జిల్లా సమావేశంలో తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షపీఠాన్ని దక్కించుకున్నారు. డెబ్బై మంది రైస్ మిల్లర్స్ పాల్గొన్న ఈ సమావేశంలో అధ్యక్షులుగా డిఎస్ రవిచంద్ర ఎన్నిక కాగా, ప్రధానకార్యదర్శి గా మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా ఓలం కృష్ణమూర్తి నియామకం అయ్యారు. వరుసగా మరోసారి ఏకగ్రీవంగా జిల్లా రైస్ మిలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయిన డిఎస్ రవిచంద్ర ను పలువురు అభినందించారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ బాధ్యులకు, సభ్యులకు జిల్లా అధ్యక్షులు డిఎస్ రవిచంద్ర ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. త్వరలోనే పూర్తి కార్యవర్గం ఏర్పాటు జరుగుతుందని రైస్ మిలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిఎస్ రవిచంద్ర తెలిపారు.

# ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు

**- కమాన్పూర్ ఎమ్మార్వో ముత్యాల వాసంతి**

**మంథని, ఏప్రిల్ 15, (ది క్రైమ్ న్యూస్):** ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ఎం. వాసంతి అన్నారు. కమాన్ పూర్ మం డల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం చలివేంద్రాన్ని తహసిల్దార్ ఎం వాసంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజల కొరకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. వేసవిలో తీవ్ర ఎండలు ఉండడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కార్యాలయంలోనే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ స్రవంతి ,సీనియర్ అసిస్టెంట్ సతీష్, సిబ్బంది శ్రీనివాస్ ,ప్రదీప్, గౌ స్ కుల రజిత, తదితరులు పాల్గొన్నారు.



# రైతుకు దుఃఖం - మిల్లర్లకు రొక్కం

**• ఈ దోపిడీ ని ఏమంటారు? • కొనుగోలు కేంద్రాలు లేక నష్టపోతున్న రైతులు**

**• క్వింటాలకు 200 నుండి పైచిలుకు నష్టం • బంతి భోజనాలలో నాయకులు అధికారులు**


**◆ పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ కొనుగోలు సెంటర్లు ఇంకా ప్రారంభం కాకపోవడంతో వరి ధాన్యాన్ని డైరెక్ట్ గా మిల్లుకు తీసుకు వస్తున్న రైతులను మిల్లర్లు దోపిడీ చేస్తున్న విధానంపై ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం మీకోసం.**



**( ది క్రైమ్ న్యూస్ ) బ్యూరో:** పెద్దపల్లి జిల్లాలో ముందుగా నాట్లేసిన రైతులు వరి కోతలు మొదలుపెట్టి 15 రోజులు గడుస్తున్నా నేటికీ కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ట్రాక్టర్లకు పరదాలు కట్టి ధాన్యాన్ని సుల్తానాబాద్, పెద్దపల్లి పరిసర రైస్ మిల్లులకు డైరెక్ట్ గా తీసుకు వస్తున్నారు. పచ్చి వడ్ల పేరుతో అధిక తేమశాతం అనే సాకుతో ఇదే అదనుగా మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు . మండుతున్న ఎండలకు తోడుగా ఎప్పుడు విరుచుకుపడతాయో తెలియని అకాల వర్షాల భయం తో రైతులు దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. పైగా కొనుగోలు సెంటర్లలో పోసి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలంటే విపరీతమైన కాలయాపన జరుగుతున్న కారణంగా రైతులు నష్టపోయినా సరే అంటూ మిల్లులో అమ్ముకోవడానికే మొగ్గు చూపుతున్నారు. ట్రాక్టర్లకు కట్టెలుగట్టి పరదాలు చుట్టి హార్వెస్టర్ తో కోయడం ముగియగానే డైరెక్ట్ గా మిల్లులకు తరలిస్తున్నారు. ప్రభుత్వ కొనుగోలు సెంటర్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీనికి గల కారణాలు అనేకం. నిబంధనల ప్రకారం తేమ తగ్గేదాకా ఆరబెట్టాలి. తేమ శాతం సరిపోయినా కూడా సెంటర్ నిర్వాహకులు ఒప్పుకోకపోవడం, ఒకవేళ ఒప్పుకున్నా సంచులు( బార్దాన్) సమయానికి సరిపడా లేకపోవడం, సంచులు దొరికి నింపినా .. హమాలీలు కాంటాలు వేయకపోవడం. ఈ తంతు అంతా ముగిసిన తర్వాత లారీల కొరతతో మరో కొంతకాలం సాగదీత తప్పడం లేదు. కొన్ని సందర్భాల్లో ఒక రైతు కు చెందిన బస్తాలు ఒకేసారి కాకుండా రెండు మూడు లారీలలో పంపించడం మూలంగా అనేక ఇబ్బందులకు గురైన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ఈ గందరగోళాన్ని రిస్కును తప్పించుకోవడానికి విధి లేని పరిస్థితుల్లో దళారుల వైపు అడుగు వేయక తప్పడం లేదు. సకాలంలో కొనుగోలు సెంటర్లు ప్రారంభం జరిగితే కొంత మార్పు ఉండవచ్చు. కానీ ఇప్పటికి కూడా జిల్లాలో పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం గమనార్హం.

**మిల్లర్ల దోపిడీ విధానం ఇలా..** ఒక ట్రాక్టర్ లోడుతో రైతు మిల్లుకు చేరుకున్న తర్వాత దాన్ని వే బ్రిడ్జ్ మీద కాంట వేస్తారు. ధాన్యంలో ఉన్న తేమ శాతాన్ని లెక్కించి.. కొద్ది పరిమాణంలో వడ్లను తీసుకుని బియ్యం శాతాన్ని... నూకలను లెక్క కడతారు. ఈ లెక్క ప్రకారం ప్రస్తుతం క్వింటాలకు 1900 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. కొన్ని మిల్లులు ఈ మార్కును కూడా చేరుకోవడం లేదు. ప్రభుత్వ కనీసం మద్దతు ధర కంటే 400 రూపాయలను తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడ ఒక విషయాన్ని మనం గమనించాల్సి ఉంటుంది. తేమ అధికంగా ఉన్న ఒక క్వింటాలు పచ్చిధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత సుమారు 10 కిలోల బరువు తగ్గుతుంది. కిలోకు 23 రూపాయల లెక్కతో పది కిలోల కు ?230 రూపాయలను మాత్రమే తీసేయాల్సి ఉండగా ఏకంగా 400 రూపాయలు కోత పెడుతున్నారు. ఇక్కడ క్వింటాలు కు 170 రూపాయలను కోల్పోతున్నాడు. ఇది చాలదు అన్నట్టు దిగుమతి చేసుకున్న తర్వాత తిరిగి ట్రాక్టర్ బరువును వే బ్రిడ్జి ద్వారా లెక్కించి మిగిలిన ధాన్యంలో నుండి కూడా కోతలు పెడుతున్నారు. ఉదాహరణకు సుమారు 40 క్వింటాళ్ల ధాన్యం మిగిలింది అనుకుందాం... ఒక క్వింటాలు ధాన్యానికి కిలో నుండి రెండు కిలోల ను తిరిగి తరుగు పేరుతో కటింగ్లు పెడుతున్నారు. అంటే 40 క్వింటాళ్ల ధాన్యం నుండి సుమారు క్వింటాలు నుండి రెండు క్వింటాళ్ల వరకు కటింగ్ పెడుతున్నారు. అంటే ఒక్కొక్క క్వింటాలు ధాన్యానికి 50 రూపాయలు కోత అన్న మాట. ఈ లెక్కన 1900 గా ధర ఖరారు అయితే క్వింటాలు ఒక్కంటికి 200 నుండి 250 రూపాయలను ఆ రైతు కోల్పోవలసి వస్తున్నది. దీని అంతటికి కారణం సరైన సమయంలో కొనుగోలు సెంటర్లు ప్రారంభం కాకపోవడం.... ఒకవేళ ప్రారంభమైనా సకాలంలో కాంటాలు పూర్తి అవుతాయి అన్న నమ్మకం లేకపోవడంతో రైతులు నిరాశ చెంది ఇలా దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారు. పై విషయాన్ని ది క్రైమ్ న్యూస్ కొందరు రైతులకు వివరించి చెప్పడం జరిగింది. దానికి వాళ్ళ అభిప్రాయం ఇలా... కోతలు మొదలుపెట్టి సుమారు 20 రోజులు గడుస్తున్నా ఇంతవరకు సెంటర్ల జాడలేదు.. సెంటర్లు ప్రారంభించినా కూడా మరో 20 రోజులు గడిస్తే గాని మా ధాన్యం రవాణా కాదు. ఆ తర్వాత మరో వారం గడిస్తే తప్ప మా చేతికి డబ్బులు రావు. మా మీద ఈ నాయకులకు ప్రేమే ఉంటే... ఇది రైతు రాజ్యమే అయితే... రైతు క్షేమమే వీళ్ళ ఆశయం అయితే... పచ్చి వడ్లకు ఎండిన వడ్లకు మధ్య ఉన్న వెయిట్ లాస్ ను తీసేసి మిగిలిన మా ధాన్యానికి మద్దతు ధరను చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటే మాకు క్వింటాలకు అదనంగా 200 రూపాయలు లాభం జరుగుతుంది కదా? ఈ నాయకులు మాకు ఏది అనుకూలమో అదే చేయాలి తప్ప... దాన్ని వదిలేసి మాకు జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత వీళ్ళు ఎన్ని ప్రసంగాలు చేస్తే మాకు ఏం లాభం? అంటూ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి.వీధిఆహారాన్నితరచుగాతినవద్దు.నూనె,కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు,గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి,ఒత్తిడిని తగ్గించుకోండి. ప్ర 3నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

## ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే.. ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



## ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృధా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే,అది6గంటలలోపుతినాలి.లేకుంటేఅదిమీఅనారోగ్యానికికారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.

## ఈ గింజాలు ఆరోగ్యానికి వరం కంటే ఎక్కువ..! రోజూ తింటే రోగాలు మాయం.. మెరిసే, అందమైన చర్మం మీ సొంతం..!!



జాక్‌ఫ్రూట్ లాగానే జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జాక్‌ఫ్రూట్ గింజల్లో ఐరన్, కాల్షియం, కాపర్, పొటాషియం వంటి అంశాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలలో రిబోఫ్లావిన్, థయామిన్ కూడా ఉన్నాయి. ఇవి కళ్ళు, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పనస గింజలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తహీనతను అధిగమించడంలో జాక్‌ఫ్రూట్ గింజలు కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కావున, జాక్‌ఫ్రూట్ విత్తనాలను ఖచ్చితంగా తినండి. రక్తహీనతను అధిగమించడానికి జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజలు ఇనుముకు మంచి మూలం. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. జాక్‌ఫ్రూట్ గింజల్లో మంచి మొత్తంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం కళ్ళకు చాలా ప్రయోజనకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో విటమిన్ ఎ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల, కంటి చూపును మెరుగుపరచడానికి, మీరు తప్పనిసరిగా జాక్‌ఫ్రూట్ గింజలను తినాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ సీడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి గుణాలు ఉంటాయి. దీని కారణంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బూస్ట్ జాక్‌ఫ్రూట్ గింజల్లో కార్బోహైడ్రేట్లు మరియు విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి మీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం ద్వారా మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలు నయమవుతాయి.

## మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.

# నేడే ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం

**-13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి**

**-గనిని లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**-ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గల అతి పెద్ద గని**

**- గని జీవితకాలం 38 ఏళ్ళు**

**- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**







రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 15:- సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్ర లో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ ను నేడు (ఏప్రిల్ 16వ తేదీ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్ గా ప్రారంభించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు.

**తొమ్మిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ...**

2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తులు చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో చివరికి సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.

**నైనీ బొగ్గు బ్లాక్ విశేషాలు**

%ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వితీయటానికి అవకాశం ఉంది.ఈ గని లో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది.సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నది.ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుంది. కనుక ఈ గని సింగరేణికి లాభదాయకమైనదే అని భావిస్తున్నారు. ఈ గనిలో మేలైన జీ - 10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తోంది. ఈ గనిలో, ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి , బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్ట్ లను అప్పగించారు . ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్ కు రవాణా చేసి ,అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. అయితే ఈ ప్రాంతంలోగల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి, 320 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.అయితే ఈ ప్రాంతంలోగల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు.

# ఉపాధి కూలీలకు రక్షణ

## పని క్షేత్రాల్లో మంచినీటి సౌకర్యం

వరంగల్ : జిల్లాలో వేసవిలో తగు జాగ్రత్తలతో ఉపాధిహామీ పనులను చేపడుతున్నారు. పనిప్రదేశాల్లో రక్షణచర్యలు చేస్తున్నారు. పూర్తి రక్షణ చర్యలతో పనులకు హాజరయ్యేలా డీఆర్‌డీవో అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. మరోవైపు ఎండల ప్రభావం అధికంగా ఉండడంతో కూలీలు పనిచేసే ప్రాంతాల్లో వసతులు కల్పిస్తున్నారు. నీడతో పాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుర్తించిన పనులను చేపడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగి పంటలు ముగియడంతో నెల రోజులుగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటిగుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, కందకాలు, చెక్‌డ్యాం కాలువల్లో పూడికతీత పనులు ఊటకుంటలు, టేకు నర్సరీలు, కిచెన్ షెడ్‌లు, గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్టెలు, పండ్లతోటల పెంపకం, డంపిగ్‌యార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి నిల్వలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పాఠశాలలో వంటశాలల నిర్మాణాలను చేపడుతారు. కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జూన్ ముగిసే నాటికి కూలీలకు పని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకోసం అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు గ్రామాల్లో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తాయి. జూన్‌నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అంటున్నారు. పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. వేసవిలో గ్రామాల్లోని పేదలు వ్యవసాయ కూలీలు పనులు లేకపోవడంతో ఎక్కువ మంది ఉపాధిహామీ పనులపై ఆధారపడుతున్నారు.

# అడవిపందుల దాడితో పంటలకు నష్టం

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో అడవి పందుల బెడద రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చేతికొచ్చే పంటలను పందుల మంద ధ్వంసం చేస్తోంది. ప్రధానంగా మక్కపంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పంటల రక్షణతో పాటు ప్రమాదాలను నివారించడానికి అటవీశాఖ అధికారులు పంటలపై దాడి చేస్తున్న అడవి పందులను కాల్చివేతకు చర్యలు చేపట్టారు. పందుల బారి నుంచి పంటలను కాపాడు కునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో రైతులు వేరుశనగ, శనగ, జొన్న పంటలను సాగు చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలపై అడవి పందులు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఫలితంగా రైతులు పంటలను నష్టపోతున్నారు. దీంతో రైతులు పంటలకు విద్యుత్తీగలను అమర్చుకుంటుండగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

# సంక్షేమంలో మనమే నంబర్‌వన్

## దేశానికి ఆదర్శంగా పథకాలు :ఎమ్మెల్యే

యాదాద్రి : తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఆలేరు శాసన సభ్యుడు బీర్ల ఐలయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. దరణి స్థానంలో భూభారతి తీసుకుని రావడం విప్లవాత్మకమని అన్నారు. సన్నబియ్యం పంపిణీ తదితర కార్యక్రమాలు పేదలకు వరం లాంటివని అన్నారు. బిఆర్‌ఎస్, బీజేపీ నాయకులు విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీల దుష్ప్రచారాలను ప్రజలు తిరస్కరించబోతున్నారని అన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకోవాలని నాయకులకు సవాల్ విసిరారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేసేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. గిరిజన గ్రామాలకు, తండాలకు సైతం బీటీ రోడ్లు నిర్మించామన్నారు.

# విశాఖ టూ అమరావతి.. వయా హైదరాబాద్

విశాఖపట్టణం : విశాఖ నుంచి అమరావతికి చేరాలంటే హైదరాబాద్ చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడం బాధాకరమని తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు తనకు స్వయంగా ఎదురైన అనుభవాన్ని ఆయన 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. 'ఉదయం 8గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చిన తాను విమానంలో హైదరాబాద్ విమానాశ్రయానికి చేరి అక్కడి నుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరంలో దిగేసరికి మధ్యాహ్నం ఒంటిగంట అయ్యింది. సీఎం చంద్రబాబు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయల్దేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు సైతం నాలాగే హైదరాబాద్ మీదుగా విజయవాడకు చేరుకున్నారు. విశాఖ-విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇదీ విశాఖ విమాన ప్రయాణికుల దుస్థితి అని పేర్కొన్నారు. అలాగే, తన ట్వీట్‌ను సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ట్యాగ్ చేశారు. దీంతో పాటు- తాను రెండు విమానాల్లో ప్రయాణించేందుకు తీసుకున్న టిక్కెట్లను సైతం గంటా షేర్ చేశారు.

# రేషన్‌లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

**అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు**


**దుష్ప్రచారంపై పత్రిక ప్రకటన విడుదల చేసిన అదనపు కలెక్టర్ డి.వేణు**



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యం లో ప్లాస్టిక్ బిల్డింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని అదనపు కలెక్టర్ డి.వేణు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి, సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. గోదావరిఖని లోని తిలక్ నగర్ లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని ఫేస్ బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలలో కొన్ని వీడియోలు ప్రచారం చేశారని, దీని పై స్పందించి తిలక్ నగర్ ప్రాంతంలోని 4 రేషన్ షాపులను రామగుండం సివిల్ సప్లై ఇన్స్పెక్టర్, డిప్యూటీ తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ చేసి చెక్ చేయడం జరిగిందని, ఎక్కడ ఎటువంటి ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని ధ్రువీకరించామని అన్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాధ్యాలలో ప్రచారం చేస్తున్నందుకు గాను సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదు చేశామని అన్నారు.జిల్లా పౌర సరఫరాల శాఖ ఫిర్యాదు మేరకు గోదావరిఖని 1 టౌన్ పోలీసులు సామాజిక మాధ్యమంలో తప్పు ప్రచారం చేసే వారిపై ఐటి యాక్ట్ సెక్షన్ 67 డి, బిఎన్ఎస్ సెక్షన్ 353(1)(బి), 352 %తీ/ష% 3(5) కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ జారీ చేశారని అన్నారు. సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు సంఘసంస్కర్త వీరేశలింగం పంతులు జయంతి

**వితంతు పునర్వివాహం కోసం పోరాడిన మహానుభావుడు**



రాజమండ్రి: కందుకూరి వీరేశలింగం పంతులు ఎన్నో సామాజిక రుగ్మతలను నిలదీశారు. వాటిని అడ్డుకున్నారు. ప్రజల్లో ఉన్న మూఢాచారాలను నిలదీసారు. తనవంతుగా సంస్కరణలతో ముందుకు సాగారు. వింతతు వివాహాలను ప్రోత్సహించి సమజాంలో ఆడపిల్లలకు రోణగా నిలిచారు. వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. వీరి పూర్వీకులు ఇప్పటి ప్రకాశం జిల్లా లోని కందుకూరు గ్రామం నుండి రాజమండ్రికి వలస వెళ్ళడం వలన వారికి ఈ ఇంటి పేరు స్థిరపడిపోయింది. ఆయన సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహితీ వ్యాసారంగంలో ఎక్కువగా కృషి చేసాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడుగా ప్రసిద్ధి. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు. వీరేశలింగానికి నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో యేట బడిలో చేరి, బాలరామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం మొదలైనవి నేర్చుకున్నాడు. పన్నెండో యేట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుండి, అన్ని తరగతులలోనూ, ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో యేట బాపమ్మ (కందుకూరి రాజ్యలక్ష్మమ్మ) అనే ఎనిమిదేళ్ళ అమ్మాయితో బాల్యవివాహ మయింది. పెరిగి పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేసాడు. చదువుకునే రోజుల్లో కేశుబ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు మొదలైన వాటి మీద నమ్మకం తగ్గడమే కాక, దయ్యాలు, భూతాలు లేవనే అభిప్రాయానికి వచ్చాడు. ప్రజలకు అది నిరూపించడానికి అర్ధరాత్రి శ్మశానానికి వెళ్ళేవాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చెయ్యడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని అనే పత్రికను ప్రారంభించాడు. ఆంధ్ర దేశంలో బ్రహ్మసమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పనిచేసాడు. ఆయన 130 కి పైగా గ్రంథాలు వ్రాసాడు. అన్ని గ్రంథాలు వ్రాసిన వారు తెలుగులో అరుదు. రాజశేఖర చరిత్ర అనే నవల, సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. బడి పిల్లల కొరకు వాచకాలు వ్రాసాడు. స్వీయ చరిత్ర వ్రాసాడు. ఆంధ్ర కవుల చరిత్రను కూడా ప్రచురించాడు.

## ప్రజలకు వాతావరణశాఖ

# తీపి కబురు

**ఈ యేడు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి**

న్యూఢిల్లీ : దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని మంగళవారం అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసి పుచ్చింది. నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మొత్తం దీర్ఘకాల సగటు- వర్షాపాతం 105శాతంగా ఉంటుందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలో 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు- 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండాదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాపాతంతో సంబంధం ఉన్న ఎల్ నినో పరిస్థితులు ఈ సారి అభివృద్ధి చెందే అవకాశం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్నాటకలోనూ సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని చెప్పింది. వాతావరణ శాఖ ఇచ్చిన అప్‌డేట్ దేశ రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నది.నైరుతి రుతుపవనాలు భారత దేశ వ్యవసాయరంగానికి ఎంతో కీలకమైనవి. వ్యవసాయం దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి జీవనోపాధి అందిస్తున్నది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు 18.2శాతం దోహదపడుతున్నది. ఇటీ-వల కాలంలో వర్షం కురిసే రోజులు తగ్గుతుండగా.. స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు పెరుగుతోంది. దాంతో తరచూ కరువులు, వరదలు సంభవిస్తున్నాయని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే తీవ్రమైన వేడితో అల్లాడుతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో వేడిగాలులు వీచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైవిధ్యం మరింత పెరిగిందని పేర్కొంటు-న్నారు.

# పెరుగుతున్న ఎండలతో అప్రమత్తం

కొత్తగూడెం : జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్థక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

# ఇసుక అక్రమ రవాణాకు చెక్

కరీంనగర్ : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై దొంగతనం కేసులు నమోదు చేస్తామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన వాహనాల డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేయొద్దనీ, అలా చేస్తే సంబంధిత భూ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి, ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో ఇసుక నిల్వలపై గడ్డి కప్పి ఉంచేవారని, ప్రస్తుతం ఎవరికీ అనుమానం రాకుండా ఇసుకపై ఎర్రమట్టి నింపుతున్నారని చెప్పారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్, క్యూఆర్‌టీ విభాగాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

## తిరుపతి గోశాలపై

# అసత్య ప్రచారం

**గతంలోనూ పింక్ డైమండ్ పేరుతో దుమారం**

**విద్వేషాలురెచ్చగొట్టే వారిని ఉపేక్షించం: అనిత**

అమరావతి : తిరుపతి ఆధ్యాత్మికంగా చాలా సున్నితమైన ప్రదేశమని, కానీ అక్కడా విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎస్వీ గోశాలలో ఆవులు మృతిచెందాయంటూ తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. క్యాబినెట్ భేటీ అనంతరం హోంమంత్రి మీడియాతో మాట్లాడారు. గతంలోనూ పింక్ డైమండ్ అని చెప్పి ప్రభుత్వంపై బురదజల్లారని అనిత ఆగ్రహించారు. చివరికి విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పుకొచ్చారు. పాస్టర్ ప్రవీణ్ విషయంలోనూ కొందరు పాస్టర్ల ముసుగులో మాట్లాడకూడని మాటలు మాట్లాడారని దుయ్యబట్టారు. మతసామరస్యాన్ని దెబ్బతీయడానికి చాలా ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ పర్యటన వల్ల విద్యార్థులు పరీక్షలకు ఆలస్యం అయ్యారనే వార్తలో నిజం లేదని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని హోంమంత్రి అనిత హెచ్చరించారు.


# విశ్వజ

# డేంజర్ వ్యాధులను సహితం మట్టుపెట్టు పెట్టే సూపర్ ఫుడ్ !..



### రోజూ ఇలా ట్రై చేయండి.

క్వినోవా అనేది పోషకాలను సమృద్ధిగా కలిగి ఉన్న శక్తివంతమైన ధాన్యం. ఇది ప్రధానంగా దక్షిణ అమెరికా దేశాల్లో ఉత్పత్తి అవుతూ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య స్నేహితుల ఆహార జాబితాలో కీలకంగా మారింది. ఇది ప్రోటీన్లకు గొప్ప మూలంగా ఉండటమే కాకుండా, గ్లూటెన్-ఫ్రీ ఫుడ్ కావడం వల్ల చాలా మంది ఆరోగ్య పరంగా దీన్ని తమ డైట్‌లో భాగం చేసుకుంటున్నారు. దీన్ని ఆహారంగా చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. క్వినోవా యొక్క ప్రయోజనాలు: క్వినోవాలో మన శరీరానికి అవసరమైన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇది శాకాహారులు మరియు శాఖాహారులకు ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది . మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. క్వినోవాలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ %దీ% వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు , ఖనిజాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ధాన్యంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . క్యాన్సర్, గుండె జబ్బుల వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. క్వినోవా గ్లూటెన్ రహితమైనది, కాబట్టి ఇది ఉదరకుహర వ్యాధి లేదా గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్నవారికి మంచి ఎంపిక. దీనిలో ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల ఇది మనకు ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన మనం తక్కువ ఆహారం తీసుకుంటాము మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. క్వినోవాలో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. క్వినోవాలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది , డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనిని అన్నం లాగా వండుకోవచ్చు లేదా సలాడ్లు, సూప్‌లు, స్మూతీలలో కూడా ఉపయోగించవచ్చు. దీనిని పిండిగా కూడా ఉపయోగించి రొట్టెలు, ఇతర బేక్ చేసిన వస్తువులను తయారు చేయవచ్చు. ఇది పోషకమైన ఆరోగ్యకరమైన ఆహారం. దీనిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



## చెడు కొవ్వు కరిగించే ఈ కూరగాయలు తినండి... రిజల్ట్ మీరే చూడండి!

బరువు తగ్గాలని భావించేవారు బరువు తగ్గటం కోసం ఏం తినాలి? ఏం తినకూడదు అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. ఇటీవల కాలంలో బరువు తగ్గటం కోసం చాలా మంది రకరకాల డైట్‌లను ఫాలో చేస్తున్నారు. అయితే బరువు తగ్గాలంటే, సులభంగా బరువు తగ్గించే ఆహారాలను తినాలని కొందరు డైటీషియన్స్ చెప్తున్నారు. అయితే బరువుకు చెక్ పెట్టటంలో కొన్ని కూరగాయల పాత్ర చాలా ఉంటుందని అంటున్నారు. దోసకాయ దోసకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయాలలో ఫైబర్ అధికంగా ఉండటం కారణంగా ఇది బరువు తగ్గటానికి బాగా ఉపయోగపడుతుంది. దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన కడుపు నిండిన ఫీలింగ్ కలిగిస్తుంది. దోసకాయలు ఆకలిని తగ్గిస్తాయి. ఇవి మన బరువును నియంత్రణలో ఉంచుతాయి. సొరకాయ సొరకాయలో కూడా బరువును తగ్గించే బోలెడు పోషకాలు ఉంటాయి. సొరకాయలో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. సొరకాయను కూడా మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే బోలెడు ప్రయోజనాలు ఉంటాయి. సొరకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువ.. ఇది మన ఆకలిని తగ్గిస్తుంది. దీంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. పుచ్చకాయ పుచ్చకాయ బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చాకాయలో కూడా వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీనిలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇది జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజల్లో ఫైబర్, ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ తో పాటు బోలెడు పోషకాలు ఉంటాయి. ఇవి కడుపు నిండుగా ఉండేందుకు, ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా ఇవి మన బరువును తగ్గిస్తాయి. గుమ్మడికాయ గుమ్మడికాయలో చాలా తక్కువ క్యాలరీలు ఉంటాయి గుమ్మడికాయ మన బరువు తగ్గడానికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది ఇందులో ఫైబర్ నీరు అధికంగా ఉండడం వల్ల మన కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది గుమ్మడికాయను ఆహారంలో భాగంగా చేసుకుంటే కచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ఇది మన బరువును తగ్గించడానికి దోహదం చేస్తుంది. వీటితో కూడా బరువు తగ్గొచ్చు ఇక ఇవి మాత్రమే కాదు బ్రోకలీ, క్యాబేజ్, క్యాలీ ఫ్లవర్, పాలకూర, పుట్ట గొడుగులు కూడా మన ఆకలిని తగ్గించి మనం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. కనుక పై ఆహారాలు మీ భోజనంలో భాగం చేసుకుంటే మంచి రిజల్ట్ ఉంటుంది.

## పండ్లు తింటే ఆరోగ్యమని అతిగా తింటున్నారా? అయితే జాగ్రత్త!

చాలామంది పండ్లను ఇష్టంగా తింటారు. పండ్లు తింటే ఆరోగ్యంగా ఉంటామని భావించి ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో పండ్లను తమ ఆహారంలో భాగంగా చేసుకుంటున్నారు. అయితే పండ్లు తింటే ఆరోగ్యం వస్తుందన్నమాట వాస్తవమే అయినప్పటికీ అతిగా పండ్లు తినడం మాత్రం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. పండ్లను అతిగా తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పండ్లు ఎక్కువ తింటే ఏమవుతుంది పండ్లలో సహజంగానే చక్కెరలు, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటామని భావించి వీటిని అతిగా తింటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు విపరీతంగా పండ్లు తింటే పండ్లలో ఉండే చక్కెర శరీరంలో డయాబెటిస్ ను పెంచుతుందని డయాబెటిస్ బాధితులుగా మారే ప్రమాదం ఉంటుందని కూడా హెచ్చరిస్తున్నారు. అతిగా పండ్లు తింటే ఈ అనారోగ్య సమస్యలు చాలామంది అన్నం తినడం మానేసి పండ్లను ఎక్కువగా ఆహారంలో భాగంగా చేసుకుంటున్నారు. పండ్లలో చక్కెర, పీచు ఎక్కువగా ఉంటాయి. ఫలితంగా డయాబెటిస్ ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంటుందని జీర్ణ వ్యవస్థకు సంబంధించి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కడుపు ఉబ్బరం, మలబద్ధకం, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు అందుకే పండ్లు తినాలి అనుకునేవారు రోజుకు ఎన్ని పండ్లు తినాలనేది



కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ప్రతీరోజూ ఇన్ని పండ్లు మాత్రమే తినాలి పండ్లు ఇష్టంగా తినేవారు ప్రతిరోజు మూడు నుంచి నాలుగు మాత్రమే పండ్లు తినాలి. 500 గ్రాములలోపు పండ్లను మాత్రమే తినవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఇంతకంటే ఎక్కువ మొత్తంలో పండ్లను తీసుకుంటే ఆరోగ్యానికి ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరిస్తున్నారు. కనుక పండ్లు తినాలి అని భావించేవారు మితంగానే పండ్లు తినాలని గుర్తుంచుకోవాలి. ఇక పండ్ల జ్యూస్ లను చేసుకుని ఎక్కువగా తాగే వారు కూడా డయాబెటిస్ బాధితులుగా మారతారని హెచ్చరిస్తున్నారు. పండ్ల జ్యూస్ లు ఎక్కువగా తాగితే మంచిది కాదు... జాగ్రత్త పోషకాల పరంగా చూస్తే పండ్లను జ్యూస్ గా చేసి తాగడం వల్ల వాటిలో 60 శాతం యాంటీ ఆక్సిడెంట్లు తగ్గిపోతాయని ఇక పండ్లను జ్యూస్ గా చేసుకుని తాగే కంటే నేరుగా తినడం మంచిదని చెబుతున్నారు. కనుక పండ్లు అతిగా తినేవారు తప్పక మీ ఆలోచన మార్చుకోవాల్సిందే. అలా కాకుండా విపరీతంగా పండ్లను తింటే మాత్రం అనవసరమైన అనర్థాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.


### ఆలివ్ ఆయిల్ వాడుతున్నారా?
## ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి!

ఆలివ్ ఆయిల్ అనేది ఆలివ్ పండ్ల నుండి తీయబడిన ఒక రకమైన వంట నూనె. ఇది మధ్యధరా ప్రాంతంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఆలివ్ ఆయిల్‌లో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను చేకూరుస్తుంది, కానీ కొన్ని సందర్భాల్లో ఇది దుష్ప్రభావాలను కూడా కలిగిస్తుంది. ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా లేదా తప్పుగా తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలను కలిగిస్తుంది. ప్రతి రోజూ ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం.. 1. అలర్జీ ప్రతిచర్యలు: కొంతమందికి ఆలివ్ ఆయిల్‌కు అలర్జీ ఉండవచ్చు. దీనివల్ల చర్మంపై దద్దుర్లు, దురద, ఎరుపుదనం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఒకవేళ మీకు ఆలివ్ ఆయిల్ తీసుకున్న తర్వాత ఇలాంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే దానిని తీసుకోవడం ఆపేసి వైద్యుని సంప్రదించాలి. 2. జీర్ణ సమస్యలు: ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు కలుగుతాయి. ఆలివ్ ఆయిల్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి, జీర్ణ సమస్యలు ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. 3. చర్మ సమస్యలు: ఆలివ్ ఆయిల్ అన్ని రకాల చర్మాలకు సరిపోదు. ముఖ్యంగా జిడ్డు చర్మం కలిగినవారు ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా వాడటం వల్ల మొటిమలు వచ్చే అవకాశం ఉంది. ఆలివ్ ఆయిల్‌లో ఒలియిక్ యాసిడ్ ఉంటుంది, ఇది చర్మం యొక్క సహజ నూనెలను తొలగించగలదు, దీనివల్ల చర్మం పొడిబారవచ్చు. కాబట్టి, మీ చర్మ తత్వాన్ని బట్టి ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించడం మంచిది.




# మార్కెట్

## టెక్ మహీంద్రా సూపర్ జాబ్..
### హైదరాబాదీలకు రూ.15 లక్షల ప్యాకేజీ ఆఫర్, డోన్ట్ మిస్..



రెండు తెలుగు రాష్ట్రాల నుంచి యువత ఎక్కువగా ఐటీ ఉద్యోగం కోసమే బీటెక్ చేస్తున్నారు. ప్రధానంగా తెలుగు ప్రజలు మంచి ఆదాయవనరుగా భావించటంతో పాటు సమాజంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు అధిక గౌరవం దక్కటం కూడా చాలా మందిని ఈ రంగంలో ఉపాధి పొందేందుకు ప్రేరేపిస్తోంది. ఐటీ బూమ్ ప్రధానంగా ఉపయోగించుకున్న వారిలో తెలుగు ప్రజలు కూడా ముందు వరుసలోనే ఉన్నారు. చాలా మంది విదేశాల్లో ఉద్యోగాలు సంపాదించి అక్కడే స్థిరపడగా.. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం హైదరాబాదు కూడా ఐటీ పరిశ్రమకు కేంద్ర బిందువుగా మారుతున్న వేళ ఇక్కడ కూడా మంచి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి. "జెన్‌ప్యాక్ట్ లో జాబ్స్.. డిగ్రీ ఉంటే చాలు.. రెజ్యూమ్ రెడీ చేసుకోండి.. " తాజాగా టాప్ ఐటీ కంపెనీల్లో ఒకటిగా ఉన్న టెక్ మహీంద్రా హైదారాబాదులో డాట్‌నెట్, ఫుల్‌స్టాక్ లీడ్ కోసం నియామకాన్ని చేపడుతోంది. దీనికోసం కంపెనీ 7 నుంచి 10 సంవత్సరాలు వర్క్ అనుభవం కలిగి ఉండాలని వెల్లడించింది. ఎంపికైన ఉద్యోగికి రూ.6 లక్షల నుంచి రూ.15 లక్షల ఆఫర్ చేస్తోంది. అయితే ఉద్యోగి బాధ్యతల్లో భాగంగా దేశంలో ఎక్కడైనా పనిచేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లను అభివృద్ధి, మెరుగుపరచటం, నిర్వహించాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. బాధ్యతలను పరిశీలిస్తే.. ప్రాజెక్ట్ అవసరాలను అర్థం చేసుకుని అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిష్కారాలుగా అనువదించడానికి క్రాస్-ఫంక్షనల్ బృందాలు, వ్యాపార వాటాదారులతో పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. అలాగే స్కేలబుల్, హై క్వాలిటీ సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను రూపొందించడానికి, అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు సాఫ్ట్‌వేర్ లోపాలను సకాలంలో పరిష్కరించాల్సి ఉంటుందని టెక్ మహీంద్రా వెల్లడించింది. టార్గెట్ కి అనుకూలంగా సకాలంలో పూర్తి చేసేందుకు ఉద్యోగి కట్టుబడి ఉండాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది.

### మిడిల్ క్లాస్ వాళ్ళకి రిలీఫ్ ఉంటుందా..?
# రేపే ఆర్‌బిఐ రెపో రేటు ప్రకటన..!



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ సమావేశం ఈరోజు (ఫిబ్రవరి 6) రెండవ రోజుకు చేరుకుంది. అయితే కీలక వడ్డీ రేట్లపై కమిటీ సభ్యులు చర్చించారు, దేశీయ ద్రవ్య పరిస్థితులను పరిష్కరించడానికి అలాగే రూపాయి అస్థిరతను తగ్గించడానికి తీసుకునే చర్యలతో పాటు ఈ నెలలో 25 బేసిస్ పాయింట్ల కోతను ప్రకటించే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు తెలిపారు. ముఖ్యంగా కొత్తగా నియమితులైన గవర్నర్ సంజయ్ మల్హోత్రా నాయకత్వంలో ఇది మొదటి పాలసీ సమావేశం. డిసెంబర్ ప్రారంభంలో మాజీ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్థానంలో రాబోయే 3 సంవత్సరాలకు రిజర్వ్ బ్యాంకు 26వ గవర్నర్‌గా అయన బాధ్యతలు స్వీకరించారు. "బెంగళూరులో వణికిపోతున్న తెలుగు టెక్కీలు..! కొత్త రచ్చతో నిద్ర పట్టట్లే.. " బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఫిబ్రవరి 7న జరగనున్న ద్రవ్య విధాన సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం వల్ల ఆర్‌బిఐ ఈ నిర్ణయాన్ని పరిగణించవచ్చని నివేదిక సూచించింది. ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గింపు గత కొన్ని నెలలుగా ద్రవ్యోల్బణం స్థాయి తగ్గుముఖం పట్టాయని నివేదిక పేర్కొంది. టమోటాలు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు వంటి ముఖ్యమైన కూరగాయల ధరలు తగ్గడం వల్ల కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ స్థిరపడింది.దింతో మెరుగైన సప్లయ్ కారణంగా ధరల అస్థిరత తగ్గింపుకు దారితీసింది, ఇది వడ్డీ రేట్లను తగ్గించడానికి అవకాశాన్ని అందిస్తుంది. అయితే, ఈ ప్రక్రియ దశలవారీగా జరుగుతుంది అలాగే ఆర్థిక డేటాపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచ %఑% దేశీయ అంశాల ప్రభావం ద్రవ్య విధానంపై నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఆర్‌బిఐ అనేక ప్రపంచ, దేశీయ సవాళ్లను దృష్టిలో ఉంచుకోవాలి. నివేదిక ప్రకారం, ఇటీవలి కాలంలో ఆర్థిక మార్కెట్లలో అస్థిరత పెరిగింది, ఇది భారత రూపాయిని ప్రభావితం చేసింది. అమెరికా, కెనడా, మెక్సికో సహా చైనా వంటి దేశాలు విధించే సుంకాల పెంపుదల, వాణిజ్య విధానాల కారణంగా ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కొనసాగుతోంది. అమెరికా డాలర్ బలపడటం భారత కరెన్సీపై ఒత్తిడి పెంచింది. స్టార్ట్ షాపింగ్.." దేశీయ బ్యాంకింగ్ అండ్ ఆర్థిక పరిస్థితులు దేశీయ ద్రవ్యత పరిస్థితులు కూడా సవాలుగా ఉన్నాయి. బ్యాంకులు డిపాజిట్ వృద్ధి మందగమనం ఎదుర్కొంటున్నాయి, ఇది క్రెడిట్ ప్రవాహాన్ని ప్రభావితం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో కార్పొరేట్ ఫలితాలు మార్కెట్లో డిమాండ్ స్థిరంగా లేవని చూపిస్తున్నాయి, దీనితో పాటు తయారీ రంగం గ్రాస్ వాల్యూ యాడెడ్ లో కూడా మందగమనం కనిపిస్తుంది. ఆర్‌బిఐ వ్యూహం ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఆర్‌బిఐ బ్యాలెన్స్ విధానాన్ని అవలంబించి రేపో రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని నివేదిక సూచిస్తుంది. ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగిస్తూ ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం దీని లక్ష్యం.భవిష్యత్తులో రిజర్వ్ బ్యాంకు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తగిన పాలసీ నిర్ణయాలు తీసుకునేలా జాగ్రత్తగా ఇంకా డేటా ఆధారిత విధానాన్ని అవలంబిస్తుంది.

## అమ్మకాల ఒత్తిడి స్టాక్ మార్కెట్ మళ్లీ ఢమాల్..
### కుప్పకూలిన స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ కంపెనీల స్టాక్స్..

నేడు అమ్మకాల ఒత్తిడి కారణంగా స్టాక్ మార్కెట్ మరోసారి క్షీణతతో ముగిసింది. ట్రేడింగ్ సమయంలో స్మాల్ క్యాప్ అండ్ మిడ్ క్యాప్ కంపెనీల షేర్లు కుప్పకూలాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ఇండెక్స్ సెన్సెక్స్ ట్రేడింగ్ ముగిసే సమయానికి 213.12 పాయింట్లు లేదా 0.27% తగ్గి 78,058.16 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ కూడా 69.60 పాయింట్లు లేదా 0.29% తగ్గి 23,626.70 పాయింట్లకు చేరుకుంది. పడిపోయిన భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్ షేర్లు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసే సమయానికి 30 షేర్ల సెన్సెక్స్‌లో 20 షేర్లు క్షీణతతో అలాగే 10 షేర్లు పెరుగుదలతో ముగిశాయి. ఇందులో భారతీ ఎయిర్‌టెల్ షేరు అత్యధికంగా 2.47% తగ్గి ఒక్కో షేరు ధర రూ.1619.55కి చేరుకుంది. అయితే, అదానీ పోర్ట్స్ షేర్లు 1.72% పెరిగి ఒక్కో షేరు ధర రూ.1163.95 వద్ద ముగిశాయి. అదే సమయంలో %చీజు% నిఫ్టీలోని 50 షేర్ల ఆధారంగా 31 షేర్లు రెడ్ మార్కులో 20 షేర్లు గ్రీన్ మార్కులో ముగిశాయి. ఇందులో టాటా గ్రూప్ కంపెనీ ట్రెంట్ స్టాక్ అత్యధికంగా 8.36% తగ్గి ఒక్కో షేరుకు రూ.5269కి చేరుకోగా, ఫార్మాస్యూటికల్ కంపెనీ సిప్లా స్టాక్ 2.51% లాభంతో రూ.1472.80 వద్ద ముగిసింది. "బెంగళూరులో వణికిపోతున్న తెలుగు టెక్కీలు..! కొత్త రచ్చతో నిద్ర పట్టట్లే.. " ఇతర ఆసియా మార్కెట్లు ఆసియాలోని ఇతర ప్రధాన మార్కెట్ల గురించి మాట్లాడుకుంటే, జపాన్‌కు చెందిన నిక్కీ 225, హాంకాంగ్‌కు చెందిన హాంగ్ సెంగ్, దక్షిణ కొరియాకు చెందిన కోస్పి, చైనాకు చెందిన షాంఘై కాంపోజిట్ లాభాలతో ముగిశాయి.

# నిర్ధోషి అయితే కాకాణి ఎందుకు పారిపోయినట్లు?

### మోహిల్ ఛోక్సీని మించిన మోసగాడు కాకాణి

### మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్




నెల్లూరు : మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మోసాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై అక్రమ కేసులు పెట్టించారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. తాను నిర్ధోషినని చెప్పుకునే కాకణి నెల్లూరు నుంచి ఎందుకు పారిపోయారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. కరోనా ఆనందయ్య మందు కేసులో మంగళవారం నెల్లూరు రైల్వే కోర్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. నర్మదా రెడ్డి ఆనందయ్య మందును ఆన్‌లైన్లో అమ్మకాలు పెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాకణి లాంటి పనికిమాలిన వ్యక్తులను మంత్రులుగా, జిల్లా అధ్యక్షుడిగా జగన్ చేశారని మండిపడ్డారు. వైఎస్ భారతి గురించి మాట్లాడిన టీడీపీ నాయకులను పార్టీ నుంచి తీసేసిన నేత చంద్రబాబు అని చెప్పారు. వల్లభనేని వంశీ, కాకణి లాంటి నేతలు ఇళ్లల్లో ఆడవాళ్లను తిడితే జగన్ అసెంబ్లీలో నవ్వుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహుల్ చొక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసగాడు, బాంబు బ్లాస్టింగ్ కేసులో ఉన్నా వారిని సైతం పోలీసులు పట్టుకున్నారని.. కానీ కాకణి మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారంటే అంతకుమించిన ఘనుడు కాకణి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాకణి తన మీద 17 కేసులు పెట్టించారని అన్నారు. తాను కాకణిపై చేస్తున్న విమర్శలకు తనను, తన తల్లిదండ్రులను సైతం అసభ్యంగా తిట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కాకాని తిట్టించిన వైసిపీ మాజీ ఎమ్మెల్యే భాషా, ఎమ్మెల్సీలను ఇలానే తిట్టిస్తాను బరిస్తారా అని ప్రశ్నించారు. పట్టపగలు అనుమతులు లేకుండా క్వాడ్జిని కాకణి దోచుకున్నారని ఆరోపించారు. రౌడీలు, హిజ్రాలను పంపి తనను బద్నామ్ చేయాలని చూశారని అన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా పెట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించాలని అన్నారు. తప్పుచేసిన కాకణి పోలీసులకు దొరకకుండా పారిపోయి తిరుగుతున్నారని ఆరోపించారు. కాకణి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కాకణి చేసిన పాపాలకు తానే అనుభవిస్తున్నాడని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తన మీద కాకణి తప్పుడు కేసులు పెడితే పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సహకరించానని తెలిపారు. కాకాణి, వంశీ వంటి నేతలను జగన్ అదుపు చేయలేదని.. అందుకే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 61వేల టన్నుల క్వార్ట్జ్ అక్రమంగా తవ్వేశారని 2003లోనే మైనింగ్ అధికారులు ఫిర్యాదు చేశారని.. అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదన్నారు. నేదురుమల్లి, ఆనం బ్రదర్స్‌తో తాను ధీటు-గా పోరాడానని గుర్తుచేశారు. ఎన్నడూ లేని విధంగా కాకాణి తనపై 17 అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. తాను ధీటు-గా ఎదుర్కొన్నానని.. కాకాణిలా పారిపోలేదని.. పోలీసులకు సహకరిం చానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టిటిడి గోశాలపై అసత్య ఆరోపణలు

### మాజీ ఛైర్మన్ భూమనపై చర్యలు

### ఎస్పీకి ఫిర్యాదు చేసిన బోర్డు సభ్యుడు భాను



తిరుపతి : వైసీపీ నేత, టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధికారులు చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఎస్వీ గోశాలలో గోవులు మృతి చెందాయని అసత్య ప్రచారాలపై భూమనపై ధర్మకర్తల మండలి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఫిర్యాదు చేశారు. ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని, పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసిన భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలిసులను లిఖితపూర్వకంగా కోరారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా భూమన కరుణాకర్ రెడ్డి వ్యవహరించారని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఎస్వీ గోశాలపై అసత్య, అబద్ధపు ప్రచారాన్ని చేశారు.. కరుణాకర్ రెడ్డి దృష్టికి లోపం ఉంది ఏమో.. ఇష్టం వచ్చినట్లుగా అసత్య ప్రచారం చేస్తున్నారు.. నోరు ఉంది కదాని ఇష్టం వచ్చినట్లు- మాట్లాడారు.. నిరాధార ఆరోపణలు చేసిన భూమనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయామని కోరాం.. కరుణాకర్ రెడ్డి చైర్మన్ గా ఉన్నప్పుడు పెద్ద సంఖ్యలో గోవులు చనిపోయాయి.. గతంలో మేము వైసీపీ హాయంలో జరిగిన అక్రమాలపై ఆధారాలతో బయట పెట్టామని తేల్చి చెప్పారు. వైసీపీ హాయంలో పురుగులు పట్టిన ఆహారాన్ని గోవులకు పెట్టారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. అలాగే టిటిడిలో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది అని భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వైసీపీ చేసినా అక్రమాల అన్నిటి పైనా చర్యలు తీసుకుంటుందన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి ఒక్కడే కాదు.. అందరి అవినీతిని బయటకు తీస్తానని చెప్పుకొచ్చారు. తాను స్థానికుడిని కావడంతో టిటిడి కన్నా తనవద్దే ఎక్కువ సమాచారం ఉంటుంది.. భవిష్యత్తులో టీటీడీపై ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారాలు చేసినా, మాట్లాడినా ఏ స్థాయి వ్యక్తి పైనా అయినా సరే కఠినమైన చర్యలు తీసుకుంటాం.. ఆ దిశగా బోర్డులో నిర్ణయం తీసుకుంటామని భాను ప్రకాష్ రెడ్డి వెల్లడించారు.

## డబ్బుల కోసం పోలీసుల వేధింపులు

### రౌడీషీటర్ ఆత్మహత్యాయత్నం

పల్నాడు : పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో దారుణం చోటు చేసుకుంది. పోలీసుల వేదింపులు తాళలేక రౌడీ షీటర్ ఖాసీ సైదా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఓ కేసులో సత్తెనపల్లి టౌన్ సీఐ బ్రహ్మయ్య, రైటర్ రవీంద్ర మామూళ్లు డిమాండ్ చేశారని రౌడీ షీటర్ ఆరోపించారు. సత్తెనపల్లి మండలం పాకాలపాడు దగ్గర ఆత్మహత్యా యత్నంకు పాల్పడ్డాడు. ప్రస్తుతం బాధితుడు సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి రౌడీ షీటర్, పోలీస్ స్టేషన్ రైటర్ రవీంద్ర మధ్య జరిగిన ఫోన్ సంబాషణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బాధితుడు ఖాసీ సైదా వడ్డీకి తెచ్చి డబ్బులు ఇవ్వాలని ఫోన్ లో రైటర్ రవీద్ర డిమాండ్ చేశారు. గతంలో రౌడీ షీటర్ పై నమోదు అయినా ఎస్సీ, ఎస్టీ కేసు కొట్టి వేయాలంటే డబ్బులు ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఇక, ఈ ఘటనకు సంబంధించి వివాదం చెలరేగడంతో ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. రౌడీ షీటర్ ఖాసీ సైదా చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి సీఐ, స్టేషన్ రైటర్ రవీంద్రపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా ఇలాంటి వసూల్లకు పాల్పడిన తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని తేల్చి చెప్పారు.

## రోడ్డుపై చెల్లాచెదరుగా ఎన్నికల సామాగ్రి

నెల్లూరు, : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఎన్నికలకు సంబంధించిన వివిధ పత్రాలు, సామగ్రి రోడ్డుపై కనిపించడంతో కలకలం రేగింది. ఎల్‌ఆర్‌పల్లి స్వీట్‌హౌస్ పక్క వీధిలో ఎన్నికలకు ఉపయోగించే ఓటర్ స్లిప్స్, ఛాలెంజ్ ఓటర్స్ రిసిప్ట్ బుక్, అకౌంట్స్ ఆఫ్ ఓటర్ రికార్డర్ పేపర్ సీల్, రాజముద్ర, స్టాంపులు, పోలింగ్ ఏజెంట్ ఫారం 14ఎ తదితర పత్రాలు, సామగ్రి సోమవారం కనిపించాయి. ఇవన్నీ 2019 నాటివి కావడం గమనార్హం. రెవెన్యూ అధికారులు వాటిని సేకరించి తరలించారు. పోలింగ్ ఏజెంట్లు- ఉపయోగించే సామగ్రి ఇవని.. పత్రాలు, స్టాంపులు పరిశీలిస్తున్నామని ఆత్మకూరు ఆర్డీవో పావని తెలిపారు.

# చిత్తూరులో పరువు హత్య

### మతాంతర వివాహం చేసుకున్న యువతి మృతి

### ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు

చిత్తూరు : చిత్తూరు నగరంలో దారుణం జరిగింది. మతాంతర వివాహం చేసుకున్న ఓ యువతి పుట్టింట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో పరువు హత్యగా పోలీసులు భావిస్తున్నారు. తన భార్యను పుట్టింటి వారికి అప్పగించి.. తిరిగి వచ్చిన మరుసటి రోజే చనిపోయిందని, ఇది పరువు హత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చిత్తూరు పట్టణానికి చెందిన యాస్మిన్ భాను అనే యువతి.. చిత్తూరు జిల్లాలోని పూతలపట్టుకు చెందిన సాయితేజను ప్రేమించింది. ఈ విషయం తెలుసుకున్న ఇరు కుటుంబాలు వారి వివాహానికి ఒప్పుకోలేదు. దీంతో గత ఫిబ్రవరిలో ఇద్దరూ ఇంట్లో నుంచి వెళ్ళిపోయి నెల్లూరులో ప్రేమ వివాహం చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. కాగా ఇటీవల యువతి తండ్రికి సీరియస్‌గా ఉందని కుటుంబ సభ్యులు ఆమెకు ఫోన్ చేయడంతో యాస్మిన్ కన్నవారింటికి వచ్చింది. అయితే మారుసటి రోజు యాస్మిన్ అనుమానాస్పదరీతిలో మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టగా.. ప్రేమ వివాహం చేసుకొని పరువు తీసావని తండ్రి తిట్టడంతో, మనస్తాపం చెంది రాత్రి తన గదిలో ఉరి వేసుకుందని ఆమె తల్లి పోలీసులకు తెలిపింది. దీంతో పోలీసులు ఆ గదిలో పరిశీలించారు. ఉరి వేసుకున్న ఆనవాళ్ళు ఏమీ లేకపోవడంతో అనుమానించి యాస్మిన్ తల్లిని, సోదరిని అదుపులోకి తీసుకున్నారు. తండ్రితో పాటు పలువురు బంధువులు పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ కేసును పరువు హత్య కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న భర్త.. తన భార్యను కన్నవారే చంపేసి, మార్చురీలో శవాన్ని చూపించారంటూ తీవ్రంగా విలపించాడు. ఈ ఘటన ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చిత్తూరు స్థానిక బాలాజీ నగర్‌కు చెందిన యాస్మిన్‌బాను (26) ఎంబీఏ పూర్తి చేసిందని, బీటె-క్ చదివిన సాయితేజ్‌తో కాలేజీ రోజుల్లోనే ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసిందని, ఈ క్రమంలో వారిద్దరూ వివాహానికి సిద్ధమయ్యారన్నారు. అయితే సాయితేజ ఎస్సీ వర్గానికి చెందిన వాడు కావడంతో ముస్లిం అయిన యాస్మిన్ తల్లిదండ్రులు షౌకత్ అలీ, ముంతాజ్ అంగీకరించలేదన్నారు. దీంతో వారు ఈ ఏడాది ఫిబ్రవరి 9న నెల్లూరులో వివాహం చేసుకున్నారు. అయితే తమ తల్లిదండ్రుల నుంచి ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని అదే నెల 13న తిరుపతి డీఎస్పీని కలిసి కోరారన్నారు. దీంతో పోలీసులు ఇరు కుటుంబాలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించినట్లు చెప్పారు. కొద్ది రోజుల తర్వాత యాస్మిన్ కుటుంబ సభ్యులు ఫోన్‌లో కుమార్తెతో మాట్లాడటం మొదలుపెట్టారు. తండ్రి షౌకత్ అలీకి ఆరోగ్యం బాగాలేదని, ఒకసారి వచ్చి చూసి వెళ్లాలని యాస్మిన్‌ను పదేపదే కోరడంతో ఆదివారం ఉదయం సాయితేజ తన భార్యను తీసుకువచ్చి యాస్మిన్ కన్నవారింట్లో దించి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కాసేపటికే సాయితేజ తన భార్యకు ఫోన్ చేస్తే కలవలేదు. దీంతో అనుమానం వచ్చి నేరుగా వారింటికి వెళ్లగా.. యాస్మిన్ ఇంట్లో లేదని, ఆత్మహత్య చేసుకోవడంతో ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉందని సమాధానం చెప్పడంతో.. ఆసుపత్రికి వెళ్లి భార్య మృత దేహాన్ని చూసి బోరున విలపించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ షాక్

### 200 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేత

న్యూయార్క్ : అమెరికాలోని ట్రంప్ సర్కారు.. కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హార్వర్డ్ యూనివర్సిటీకి సుమారు రెండు వందల కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేసింది. ఆ మొత్తం నిధుల్ని సీజ్ చేసినట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. శ్వేతసౌధం విధించిన డిమాండ్లను యూనివర్సిటీ అంగీకరించలేదన్న కారణంతో ఆ వర్సిటీకి అందాల్సిన నిధుల్ని నిలిపివేశారు. వారం క్రితం హార్వర్డ్ వర్సిటీకి కొన్ని డిమాండ్ల జాబితాను వైట్‌హౌజ్ పంపింది. క్యాంపస్‌లలో యూద వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని శ్వేత సౌధం కోరింది. దీనిలో భాగంగా వర్సిటీ- పరిపాలనా మార్పులు చేయాలని సూచించింది. సిబ్బందిని అద్దె తీసుకునే విధానం, అడ్మిషన్ల ప్రక్రియలో మార్పులు చేయాలని వైట్‌హౌజ్ కోరింది. కానీ ట్రంప్ సర్కారు చేసిన అభ్యర్థనను హార్వర్డ్ యూనివర్సిటీ- తిరస్కరించింది. తమపై ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని హార్వర్డ్ వర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. విధానాలను మార్చుకోవాలని ట్రంప్ సర్కారు చేసిన సూచనను వ్యతిరేకించిన తొలి వర్సిటీగా హార్వర్డ్ నిలిచింది. యూద విద్యార్థులకు రక్షణ కల్పించడంలో ప్రఖ్యాత యూనివర్సిటీలన్నీ విఫలం అవుతున్నాయని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. గాజా యుద్ధం , ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వడం వంటి అంశాల నేపథ్యంలో అమెరికాలోని వర్సిటీల్లో ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం చేసిన డిమాండ్లకు తలొగ్గడం లేదని హార్వర్డ్ వర్సిటీ ప్రెసిడెంట్ అలన్ గార్బర్ ఓ లేఖలో తెలిపారు. డిమాండ్ల అంగీకరించకుంటే ఆర్థిక సాయం అందదని ప్రభుత్వం హెచ్చరించిందని ఆయన చెప్పారు.

## నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

### ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ : రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వివిధ మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు- ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీ-ఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్య మైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు.

# పోలవరంలో నేడు కేంద్రబృందం పర్యటన

### డయాఫ్రమ్ వాల్ నాణ్యతను పరిశీలించనున్న నిపుణులు

ఏలూరు : నేటినుంచి పోలవరంలో కేంద్ర నిపుణుల బృందం పర్యటించనుంది. గ్యాప్-1, గ్యాప్-2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న డయాఫ్రమ్ వాల్ పనుల నాణ్యత ఈ బృందం పరిశీలించనుంది. అల్లూరి జిల్లా దండంగి గ్రామం వద్ద స్పిల్‌వే సమీపంలో ఉంచిన మట్టి నిల్వల నుంచి శాంపిల్స్ సైతం సేకరించనున్నారు. ఈ బృందంలో కేంద్ర మెటీరియల్ అండ్ సాయిల్ రిసెర్చ్ సెంటర్ నిపుణులు బి.సిద్ధార్థ్ హెడావో, సైంటిస్టు, ఏఆర్వో విపుల్ కుమార్ గుప్తాలు ఉన్నారు. త్వరలోనే మరోసారి ప్రాజెక్టు ప్రాంతంలో విదేశీ నిపుణుల బృందం కూడ పర్యటనకు రానుంది. అయితే, పోలవరం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొత్తగా నిర్మిస్తున్న డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కాంట్రాక్టు సంస్థలు వేగవంతం చేశాయి. గ్యాప్-1, గ్యాప్-2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో తీసుకుంటు-న్న జాగ్రత్తలను కేంద్ర నిపుణుల బృందానికి వివరించనున్నారు. తన హాయంలోనే ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### తెలుగు విద్యార్థిని పరిస్థితి విషమం

గుంటూరు : అమెరికా టెక్సాస్‌లోని డెంటన్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థినిలు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన గత శనివారం తెల్లవారుజామున జరిగింది. ఎన్.బోనీ బ్రే స్ట్రీ డబ్ల్యు. యూనివర్శిటీ డ్రైవ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన దీప్తి వంగవోలు, ఆమె స్నేహితురాలు కలిసి గత శనివారం తెల్లవారుజామున కాలినడకన ఇంటికి చేరుకోబోతుండగా, వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వారిద్దరినీ ఢీకొట్టింది. వెంటనే ఆ వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. దీప్తి తలకు లోతైన గాయం అయిందని, ఆమెకు శస్త్ర చికిత్స జరుగుతోందని స్థానిక మీడియా తెలిపింది. మరో విద్యార్థిని కూడా తీవ్రంగా గాయపడిందని అయితే ఆమెకు ప్రాణాపాయం లేదని అమెరికా మీడియా నివేదికలు తెలిపాయి. డెంటన్ పోలీసులు ఈ హిట్ అండ్ రన్ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న డ్రైవర్‌ను, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించడానికి ప్రజల సహాయం కోరుతూ అధికారులు ప్రకటన విడుదల చేశారు.

## హెలికాప్టర్ విడంఓ షీల్డ్‌కు క్రాక్

### విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

అమరావతి : శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి సమీపంలో మాజీ ముఖ్యమంత్రి, వైస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన హెలికాప్టర్ విండో షీల్డ్ కు ఎయిర్ క్రాక్ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ సంఘటనపై మరిన్నీ వివరాలు తెలియజేయాలని పైలెట్, కోపైలెట్ కు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దీనికి సంబంధించి 16న విచారణకు హాజరు కావాలని చెప్పినట్లు తెలుస్తుంది. రెండు రోజుల క్రితం నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. అయితే, రామగిరిలోని పాపిరెడ్డిపల్లిలో టీడీపీ నేతల దాడుల్లో మరణించిన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి బెంగళూరు నుంచి ప్రత్యేక హెలీకాప్టర్ లో వైఎస్ జగన్ రామగిరి వెళ్లారు. లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన తర్వాత తిరుగు ప్రయాణంలో జగన్ హెలికాప్టర్ లో సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో రోడ్డు మార్గంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కారులో తిరిగి వెళ్లి పోయారు.

## లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

### మాజీ ఎంపి విజయసాయికి సిట్ నోటీసులు

అమరావతి : వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు- చేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. గతంలో లిక్కర్ స్కామ్ కేసుపై సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు, వైసీపీ ప్రభుత్వ ఐటీ- సలహాదారు రాజ్ కసిరెడ్డి కోసం పోలీసులు, సిట్ అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణకు హాజకావాలని హైకోర్టు చెప్పినా.. ఆదేశాలను లెక్కచేయకుండా కసిరెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం నాడు ఏకకాలంలో 15 చోట్ల సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. అలాగే అతని బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. ఏక్తా హైట్స్, కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న అరేటి ఆస్పత్రి, అలాగే అతని అత్త ఇంట్లోనూ దాడులు నిర్వహించారు. మద్యం కుంభకోణంలో ప్రతి నెలా రూ.60 కోట్ల చొప్పున ఐదేళ్లపాటు- దాదాపు రూ.3 వేల కోట్లు- వసూలు చేయడంలో కసిరెడ్డి ప్రధాన ప్రాతధారిగా ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఈ మేరకు విచారణ హాజరు కావాలని కోరగా.. ఇటీ-వల హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. అతను దేశం విడిచి పారిపోకుండా అధికారులు లుక్ అవుట్ నోటీ-సులు సైతం జారీ చేశారు.




# కథను నమ్మితే... ఇక రంగంలోకి దిగిపోతా

## నటుడు విజయ్ సేతుపతి స్పష్టీకరణ

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు. పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో 'మహారాజ' నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. 'సూపర్ డీలక్స్', 'ఉప్పెన'లోని పాత్రలు కూడా కష్టమైనవే. కానీ 'మహారాజ' నా హృదయాన్ని హత్తుకుంది. ఎందుకంటే నేను నిజజీవితంలోనూ ఒక కుమార్తెకు తండ్రినే కదా. నేను బలమైన సందేశం ఉన్న సినిమాలు ఎంచుకుంటాను. అదే నా బలం. పూర్తిగా వినోదాత్మక చిత్రాలలో నటించకూడదని కాదు.. వినోదంతో పాటు సందేశం కూడా ఉండాలి. పూరి సినిమాతో పాటు- మరో రెండు తమిళ ప్రాజెక్టులు చేస్తున్నాను. మిస్కిన్ దర్శకత్వంలో 'ట్రైన్' చిత్రంలో నటిస్తున్నాను. ఇది యాక్షన్ చిత్రం. దీనితో పాటు మరో మర్డర్ మిస్టరీలో నటిస్తున్నాను.



## కథ కోసం నానా తంటాలు పడతా : నాగ్ అశ్విన్

'కల్కి'లో ప్రతి సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్‌లో ఎంతో వర్క్ చేశాం. తెరపై చూశాక అది ఫైటింగ్ సీన్ అంటారు. కానీ, దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని దర్శకుడిగా తన అనుభవాలను పంచుకున్నారు నాగ్ అశ్విన్. తాజాగా కాలేజ్ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఆయన ఇండస్ట్రీలో తన అనుభవాలను పంచుకున్నారు. వారితో కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పారు. చేసే పని ఏదైనా వందశాతం కష్టపడాలి. షార్ట్ ఫిల్మ్, సినిమా ఏదైనా ఇదే చివరిది అని భావించి తీయాలి. నేను బుక్స్ బాగా చదువుతాను. సినిమాల కంటే పుస్తకాలు మనపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. పరిశ్రమలో కొనసాగాలంటే పుస్తకాలు చదవడం కూడా ముఖ్యమే. మనం అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థం అయ్యేలా రాయగలగాలి. ఒక సామాన్య కథను కూడా ఆసక్తిగా రాయాలి. ఆ సినిమా వెనక నా ఒక్కడి కష్టం మాత్రమే లేదు. అది ఒక టీమ్ కష్టం. టీమ్‌లోని అందరి సలహాలు వింటాను. చిన్నప్పటి నుంచి మహాభారతం గురించి తెలుసు. దాని ఆధారంగా సినిమా తీయాలంటే కొంచెం భయపడ్డానని చెప్పారు. నేను కొన్ని ప్రాజెక్ట్‌లకు ఎడిటర్‌గా కూడా వర్క్ చేశాను. సినిమా బాగా రావడానికి ఎడిటింగ్ ప్రధానం. మొదట స్టోరీ రాసుకుంటాను. అందులోని పాత్రల ఆధారంగా నటీనటులను ఎంపిక చేసుకుంటాను. కల్కిలో పాత్రలు రాసిన తర్వాత మొదట అమితాబ్ బచ్చన్‌ను, తర్వాత ప్రభాస్‌ను సెలక్ట్ చేసుకున్నాను. ది నేను డైరెక్ట్ చేస్తే బాగుండేది అని ఏ సినిమాకు అనిపించలేదు. కానీ, 'ఖలేజా 'డియర్ కామ్రేడ్' సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బాగుండేది అనిపించింది. నాకు కామెడీ సినిమాలు అంటే ఇష్టం. ముఖ్యంగా జంధ్యాల సినిమాలు నచ్చుతాయి. నేను ఏదైనా రాసుకున్న తర్వాత రెండు నెలలకు అదే ఐడియా వేరే సినిమా -ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో దాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. 2008లో ఒక కథ రాసుకున్నాను. జ్ఞాపకాలు, కలలు ఈ రెండు అంశాలతో రాశాను. ఇదే కాన్సెప్ట్‌తో వచ్చిన హాలీవుడ్ సినిమా 'ఇన్‌సెప్షన్' ట్రైలర్ చూశాక వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఎంతో కష్టపడి కొత్తగా ఒక కథను రాస్తే గుర్తించే వారికంటే.. గతంలో వచ్చిన లవ్‌స్టోరీనే మరోసారి తెరకెక్కిస్తే దాని గురించి మాట్లాడేవారు ఎక్కువమంది ఉంటారు. అందుకే ఎప్పుడూ కొత్తగా రాసుకోవాలి. ఎక్కడా రాని పాయింట్ గురించి సినిమాలు తీయాలని అన్నారు.



# కొత్త చిత్రాలతో సందడి

## న్యూ ఇయర్ సందర్భంగా పలు ప్రాజెక్టులు

ఉగాదితో తెలుగువారందరికీ కొత్త సంవత్సరం ప్రారంభమైనట్టు- కేరళ, తమిళనాడు ప్రాంత వాసులకు ఏప్రిల్ 14తో నూతన సంవత్సరం మొదలైంది. ఈ విషను తారలంతా ఘనంగా సెలబ్రేట్ చేసారు. ఈ సందర్భంగా కోలీవుడ్, మాలీవుడ్ హీరోలు తమ రాబోయే చిత్రాలకు సంబంధించి అప్ డేట్స్ షేర్ చేసుకున్నారు. అమరన్ తో సూపర్ హిట్ కొట్టిన శివ కార్తికేయన్ తాజాగా మురుగదాస్ డైరెక్షన్ లో చేస్తున్నసినిమా మదరాసి రిలీజ్ డేట్ కన్ఫర్మ్ చేసింది యూనిట్. సెప్టెంబర్ 5కే థియేటర్లలో బొమ్మ రాబోతుంది.మాలీవుడ్ స్టార్ యాక్టర్.. నివిన్ పౌలీ విషు సందర్భంగా ఓ సినిమాను స్టార్ట్ చేశాడు. బేబీ గర్ల్ అనే మూవీకి ఏప్రిల్ 14న కొబ్బరి కాయ కొట్టారు. ఫస్ట్ కుంచికో బొబన్ హీరోగా అనుకుంటే ఆయనకున్న కమిట్‌మెంట్స్ వల్ల డేట్ అడ్జస్ట్ చేయలేకపోవడంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నివిన్ చెంతకు చేరింది. 2023లో మలయాళంలో వచ్చిన గరుడన్ ఫేం అరుణ్ వర్మ ఈ చిత్రానికి దర్శకుడు. ఫహాద్ ఫజిల్, కళ్యాణీ ప్రియదర్శన్ జంటగా నటిస్తోన్న మూవీ ఒదుం కుతిరా చదూం కుతిరా ఫస్ట్ లుక్ పోస్టర్ విషు సందర్భంగా రిలీజ్ చేశారు. రొమాంటిక్ కామెడీ జోనర్‌లో క్రేజీ వెడ్డింగ్ స్టోరీగా తెరకెక్కిస్తున్నాడు డైరెక్టర్ అల్తాఫ్ సలీమ్. అలాగే తెలుగులో ఈగ తరహాలో మలయాళంలో లఫైతో సరికొత్త ప్రయోగం చేస్తున్నారు. లప్లీ అనే -టైటిల్‌తో తెరకెక్కుతోన్న మూవీ నయా అప్డేట్ వచ్చింది. ఈ సినిమాను గతంలో ఏప్రిల్ 4న విడుదల చేయాలనుకోగా ఇప్పుడు మే 4కు పోస్ట్ పోన్ అయిందని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేసారు. మొత్తానికి పండగ కానుకాగా సినిమాల విశేషాలను ప్రేక్షకులతో షేర్ చేసుకున్నారు మేకర్స్.




## విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా రామరామ సాంగ్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నండూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో -టె-ండింగ్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రామ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర – టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.



# 'దేవర 2'పై కల్యాణ్ రామ్ కీలక అప్‌డేట్

టాలీవుడ్ అగ్ర కథానాయకడు ఎన్టీఆర్ గత ఏడాది 'దేవర' సినిమాతో బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. అయితే ఈ సినిమా సక్సెస్‌తో అభిమానులు సీక్వెల్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, 'దేవర 2' గురించి ఇప్పటివరకూ మేకర్స్ నుంచి స్పష్టమైన అప్‌డేట్ రాలేదు. ఇటీవల ఓ ఈవెంట్‌లో ఎన్టీఆర్ 'దేవర 2' ఖచ్చితంగా ఉంటుందని చెప్పినప్పటికీ, దాని గురించి సరైన అప్‌డేట్ ఇవ్వలేక పోయాడు. మరోవైపు ప్రస్తుతం ఎన్టీఆర్ లైనప్ బిజీగా ఉంది. 'వార్ 2', '%చీ=చీవవశ్రీ%', 'దేవర 2'తో పాటు కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌తో ఓ భారీ బడ్జెట్ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులలో 'వార్ 2' ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే, ఆ తర్వాత ఏ సినిమా వస్తుందనే దానిపై అభిమానుల్లో సందిగ్ధం నెలకొంది. ఈ నేపథ్యంలో నటుడు కల్యాణ్ రామ్ ఎన్టీఆర్ లైనప్‌పై క్లారిటీ ఇచ్చారు. నెల్సన్ సినిమా కంటే ముందే 'దేవర 2' సెట్స్‌పైకి వెళ్తుందని స్పష్టం చేశారు. ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే 'దేవర 2' షూటింగ్ మొదలవుతుందని తెలిపారు. దీంతో 2026లో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే 'దేవర 2' కోసం కొన్ని సీన్స్ షూట్ చేసినట్లు సమాచారం. ఈ సినిమా 2026లో పూర్తయి, 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాతే నెల్సన్ సినిమా పట్టాలెక్కనుందని తెలుస్తోంది. మరోవైపు, 'వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తవగా, ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా సెట్స్‌లో అడుగుపెట్టాడు. ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్‌లో ఆయన పాల్గొంటారు. మేకర్స్ ఈ సినిమాను 2026 జనవరిలో రిలీజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 'దేవర 2' షెడ్యూల్‌పై కల్యాణ్ రామ్ ఇచ్చిన అప్‌డేట్‌తో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సీక్వెల్ కోసం వారు మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com